

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY భద్రాద్రి కొత్తగూడెం
BHADRADRI KOTHAGUDEM
బుధవారం, 24 ఏప్రిల్ 2024
5






| | కనిష్ఠం | గరిష్ఠం |
|---|---|---|
| ఖమ్మం | 24.1 | 42.2 |
| భద్రాద్రి | 26 | 44 |



అసెంబ్లీ ఎన్నికలు జరిగిన నాలుగు నెలలకే ఉమ్మడి జిల్లాలో సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మరో 'బల' పరీక్ష ఎదురుకాబోతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో 9 నియోజకవర్గాల్లో కాంగ్రెస్, సీపీఐ కూటమి అభ్యర్థులు గెలుపొందగా, భద్రాచలంలో బీఆర్ఎస్ నుంచి తెల్లం వెంకటరావు ఎన్నికయ్యారు. ఆయన కూడా ఇటీవల కాంగ్రెస్ గూటికి చేరారు. దీంతో ఇటు ఖమ్మం, అటు మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల్లోని సిట్టింగ్ ఎమ్మెల్యేలంతా లోక్‌సభ ఎన్నికల్లో తమ నియోజకవర్గాల్లో మెజారిటీ చూపించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీలతో విజయభేరి మోగించిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు... లోక్‌సభ ఎన్నికల్లోనూ అదే మెజారిటీ చూపించాలన్న ఉద్దేశంతో వ్యూహరచన చేస్తున్నారు.

# బల పరీక్ష

## ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేల ముంగిట లోక్‌సభ ఎన్నికలు

- గత అసెంబ్లీ ఎన్నికల మెజారిటీలు మళ్లీ సాధించేందుకు వ్యూహాలు
- పట్టు నిలుపుకునేందుకు ఎవరికి వారుగా ఎత్తుగడలు
- 8 చోట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు.. ఒక చోట మిత్రపక్షం సీపీఐ ఎమ్మెల్యే...
- ఇటీవలె కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ భద్రాచలం ఎమ్మెల్యే 'తెల్లం'
- ఎంపీ అభ్యర్థికి కలిసిరానున్న సిట్టింగ్ ఎమ్మెల్యేల బలం

ఖమ్మం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గంలో ఏడుగురు ఎమ్మెల్యేలుండగా కొత్తగూడెంలో కాంగ్రెస్ మద్దతుతో గెలుపొందిన సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఉన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సీపీఐ ఒక్కటే కాంగ్రెస్‌తో కలిసి ప్రయాణం చేసింది. ఇప్పుడు సీపీఎం కూడా కాంగ్రెస్‌కు జై కొట్టింది. లోక్‌సభ ఎన్నికల్లో వామపక్షాలు కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషిచేయబోతున్నాయి. సీపీఎం కలిసి రావడం కాంగ్రెస్‌కు అదనపు ప్రయోజనం. ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో మధిరలో గెలుపొందిన భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎంగా ఉండగా ఖమ్మం ఎమ్మెల్యే తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయశాఖ మంత్రిగా పాలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రిగా ఉన్నారు. మరోవైపు మాజీ ఎంపీగా ఉన్న రేణుకాచౌదరి కూడా రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ఖమ్మం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీని పొందాల్సిన అవసరం ఏర్పడింది. ఖమ్మం, మహబూబాద్ లోక్‌సభ నియోజకవర్గాల వారీగా మెజారిటీలను పరిశీలిస్తే ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్, సీపీఐ కూటమి ఎమ్మెల్యేలకు 7,33,293 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థులకు 4,67,631ఓట్లు లభించాయి. మొత్తంగా ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు 2,66,162 ఓట్ల ఆధిక్యత ఉంది. మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ఇల్లెందు, పినపాక, భద్రాచలం నియోజకవర్గాల పరిధిలో కాంగ్రెస్‌కు 2,42,214 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థులకు 1,61,118 ఓట్లు లభించాయి. ఈ మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు 86,096 ఓట్ల ఆధిక్యత లభించింది. ఈ నేపథ్యంలో అసెంబ్లీ మెజారిటీలను మళ్లీ పునరావృతం చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కుస్తీ పడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల మెజారిటీలు తగ్గితే నియోజకవర్గంలో తమ పట్టు సడులుతుందన్న అభిప్రాయం ఉంది. దీంతో ఎవరికి వారు బలాన్ని నిలబెట్టుకునేందుకు నియోజకవర్గాల వారీగా సమావేశాల నిర్వహిస్తున్నారు.

### అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా మెజారిటీ..

- ఖమ్మం నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుకు 1,36,016 ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్‌కు 86,635 ఓట్లు లభించాయి. కాంగ్రెస్‌కు 49,381 ఓట్ల మెజారిటీ లభించింది.
- పాలేరులో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి 1,27,820 ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డికి 71,170 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్‌కు 56,650ఓట్ల మెజారిటీ లభించింది.
- వైరాలో కాంగ్రెస్ అభ్యర్థి మాలోత్ రాందాస్‌నాయక్‌కు 93,913 ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్‌కు 60,868 ఓట్లు లభించాయి. కాంగ్రెస్‌కు 33,045 ఓట్లు ఆధిక్యత వచ్చింది.
- మధిరలో కాంగ్రెస్ అభ్యర్థి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు 1,08,970 ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్‌కు 73,518 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్‌కు 35,452ఓట్లు ఆధిక్యత వచ్చింది.
- సత్తుపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రాగమయికి 1,11,245 ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యకు 91,805 ఓట్లు లభించాయి. కాంగ్రెస్‌కు 19,440 ఓట్లు ఆధిక్యత లభించింది.
- అశ్వారావుపేటలో కాంగ్రెస్ అభ్యర్థి జారే ఆదినారాయణకు 74,993 ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావుకు 46,088 ఓట్లు వచ్చాయి. ఇక్కడ కాంగ్రెస్‌కు 28,905 ఓట్ల మెజారిటీ లభించింది.
- కొత్తగూడెంలో కాంగ్రెస్ మద్దతుతో సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుకు 80,336 ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరావుకు 37,055 ఓట్లు లభించాయి. ఇక్కడ ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి జలగం వెంకటరావుకు 53,789 ఓట్లు లభించాయి. ఇక్కడ కూనంనేనికి 26,547 ఓట్ల మెజారిటీ లభించింది.
- మహబూబాబాద్ లోక్‌సభ పరిధిలో పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లుకు 90,510 ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు 56,004 ఓట్లు లభించాయి. కాంగ్రెస్‌కు 34,506 ఓట్ల ఆధిక్యత లభించింది.
- భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకటరావుకు 53,252 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్యకు 47,533 ఓట్లు లభించాయి. ఇక్కడ బీఆర్ఎస్‌కు 5,719 ఓట్ల మెజారిటీ లభించింది. ఎన్నికల అనంతరం వెంకటరావు కాంగ్రెస్‌లో చేరడంతో ఇక్కడ ఓటు బ్యాంకు భారీగా పెరగనుంది. వీరికి సీపీఎం కూడా తోడైన ఆ బలం ఇంకా పెరుగుతుంది. కాగా, ఇక్కడ పాత, కొత్త కాంగ్రెస్ శ్రేణులను సమన్వయం చేసేందుకు తోటకూర రవిశంకర్‌కు బాధ్యతలు అప్పగించనున్నట్టు ప్రచారం జరుగుతోంది.
- ఇల్లెందు నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్యకు 1,09,171 ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు హరిప్రియకు 51,862 ఓట్లు వచ్చాయి. ఇక్కడ కాంగ్రెస్‌కు 57,309 ఓట్ల ఆధిక్యత లభించింది. ఉమ్మడి జిల్లాలో ఇల్లెందులోనే అత్యధికంగా కాంగ్రెస్‌కు మెజారిటీ లభించింది.

జిల్లా రాజకీయ చరిత్రలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీలు సొంతం చేసుకుంది. 2018లో 2వేల నుంచి 10వేలలోపు ఓట్ల మెజారిటీతో మాత్రమే కాంగ్రెస్ ఎక్కువ సీట్లు గెలవగా ఈసారి కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలు కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పట్టారు. ఇప్పుడు అదేస్థాయిలో లోక్‌సభ ఎన్నికల్లో తమ నియోజకవర్గాల్లో పట్టు చూపించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆరాటపడుతున్నారు.


రఘురామిరెడ్డి నామినేషన్ పత్రాలు దాఖలు చేస్తున్న మద్దతుదారులు

## ఐదో రోజు 11 నామినేషన్లు

- కాంగ్రెస్ నుంచి ఆర్.రఘురామిరెడ్డి తరపున రెండు సెట్లు..
- సోషలిస్ట్ పార్టీ తరపున అన్వర్
- పిరమిడ్ పార్టీ తరపున ప్రసాద్..

ఖమ్మం కలెక్టరేట్, ఏప్రిల్ 23: ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గంలో ఐదోరోజు మంగళవారం 11 నామినేషన్లు దాఖలయ్యాయి. స్వతంత్ర్య అభ్యర్థులు ఎనిమిదిమంది ఎనిమిది సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి రామసహాయం రఘురాంరెడ్డి తరఫున ఆ పార్టీ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, బొర్రా రాజశేఖర్, నిరంజన్‌రెడ్డి తదితరులు రిటర్నింగ్ అధికారికి రెండు సెట్ల నామినేషన్లను అందించారు. అయితే పార్టీ అధిష్ఠానం ఖమ్మం అభ్యర్థిని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. ఇక బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు తరపున ఆ పార్టీ నాయకులు మంగళవారం రెండుసెట్ల నామినేషన్‌ను అందచేశారు. సోషలిస్ట్ పార్టీ తరపున రయిస్ అన్వర్, పిరమిడ్ పార్టీ తరపున ఏవీజే ప్రసాద్ నామినేషన్లు దాఖలు చేశారు. స్వంతంత్ర్య అభ్యర్థులుగా షేక్ సిరాజుద్దీన్, కాసిమళ్ల నగేశ్వరావు, కట్టుకొజ్వుల నాగేశ్వరరావు, అవుట్లపల్లి రామలింగేశ్వరరావుతో పాటు మరో ఇద్దరు నామినేషన్లు దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి నామినేషన్లు నింపిన తీరు, బలపర్చిన వ్యక్తుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆ తర్వాత నామినేషన్ దాఖలు చేసిన అభ్యరుల్థతో రిటర్నింగ్ అధికారి వీపీ గౌతమ్ ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి ఆదర్శ్ సురభి పాల్గొన్నారు.



### నేడు బీఆర్ఎస్ అభ్యర్థిగా

## నామా నామినేషన్

- మాజీ మంత్రి హరీష్ రావు రాక

ఖమ్మం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): బీఆర్ఎస్ లోక్‌సభ పక్ష నేత నామా నాగేశ్వరరావు ఖమ్మం లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరుపున బుధవారం ఉదయం 11 గంటలకు నామినేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ కార్యక్రమానికి మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌తో పాటు జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరుకానున్నారు. ఈసందర్భంగా సీక్వెల్ ఫంక్షన్ హాల్‌లో నామా విజయం కోరుతూ నాయకులు, కార్యకర్తలతో మంత్రి హరీష్‌రావుతో ఎన్నికల సమావేశం నిర్వహించనున్నారు.


వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ప్రియాంక అలా

# పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ

- ప్రలోభాల నియంత్రణకు నిరంతర తనిఖీలు
- రేపటి నుంచి ఓటర్లు స్లిప్‌ల పంపిణీ
- బోగస్ ఓటింగ్ నివారణకు సరిహద్దుల్లో తనిఖీలు
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లు గౌతమ్, ప్రియాంక



ఖమ్మం కలెక్టరేట్/ కొత్తగూడెం, ఆంధ్రజ్యోతి: : స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏలూరు జిల్లా కలెక్టర్ వి. ప్రసన్న వెంకటేష్.. ఎన్నికల్లో సమన్వయం కోసం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, ఏలూరు జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమీషనర్, ఎస్పీలతో ఏర్పాటుచేసిన జూమ్ సమావేశంలో ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు గౌతమ్, ప్రియాంక పాల్గొన్నారు. ఏలూరు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సరిహద్దు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. చెక్ పోస్టుల ద్వారా 24 గంటలు క్రియాశీలకంగా నిఘా ఉంచాలన్నారు. సమాచారం పరస్పరం ఇచ్చిపుచ్చుకోవాలన్నారు.

కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో 12 మిర్రర్ చెక్ పోస్టుల ఏర్పాటుచేశామన్నారు. డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణకు తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. పీఆర్, ఆర్ అండ్ బి రహదారులు 60 ఉన్నట్లు, చెక్ పోస్టులు లేని చోట స్థానిక పోలీస్, ఫ్లయింగ్ స్క్వాడ్ నిఘా బృందాల తనిఖీలు చేపట్టనున్నట్లు అన్నారు. ఖమ్మం జిల్లాలో పనిచేస్తూ, ఏలూరులో ఓటు, ఏలూరులో పనిచేస్తూ, ఖమ్మం జిల్లాలో ఓటు కలిగిన వారు ఉన్నారని, ఇప్పటికి ఫారం-8 ద్వారా ఓటు బదిలీకి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రెండు చోట్లా ఓటు ఉన్నవారు, ఒకేచోట ఓటు వేసేలా, పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ అధికారులను అప్రమత్తం చేయాలన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 19వేల లీటర్ల మద్యాన్ని సీజ్ చేయడం జరిగిందన్నారు. చెక్‌పోస్టుల వద్ద పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటుచేసి నిరంతరం తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. అంతర్రాష్ట చెక్‌పోస్టుల వద్ద మద్యం, డబ్బు అక్రమ రవాణా జరగకుండా పటిష్ఠమైన బందోబస్తును ఏర్పాటుచేశామని, పోలీసు, అటవీశాఖ అధికారుల సమన్వయంతో తనిఖీలు చేసి పటిష్ఠమైన నిఘా ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. బోగస్ ఓటింగ్‌ను నివారించేందుకు చివరి 48గంటల కాలంలో అంతర్రాష్ట సరిహద్దుల్లో ఓటర్లను తనిఖీలు చేపడతామన్నారు. సమస్యాత్మక ప్రదేశాలు గుర్తించి చెక్‌పోస్టు ఏర్పాటుచేశామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు రూ.74లక్షల నగదును సీజ్‌చేశామని తెలిపారు.ఈ జూమ్ సమావేశంలో ఖమ్మం జిల్లా నుంచి సహకార అధికారి మురళీధర్ రావు, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేంద్ర రెడ్డి, సీపీవో ఏ. శ్రీనివాస్, ఆర్డీవో అఫ్రీన్, కలెక్టరేట్ ఏవో అరుణ, జిఎస్టీ, ఐటి అధికారులు, కొత్తగూడెం జిల్లా నుంచి అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎన్నికల సూపరింటెండెంట్ దారా ప్రసాద్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య, సీటీవో సింధు, డీసీవో ఖుర్షిద్, సేల్స్ ట్యాక్స్ అధికారి మేరీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


మణుగూరులో ప్రసంగిస్తున్న మంత్రి తుమ్మల. పక్కన అభ్యర్థి బలరాంనాయక్

## మేం ప్రజల కోసమే పోరాడుతున్నాం..

- గతంలో మావోయిస్టులు బెదిరించినా ఏజెన్సీ అభివృద్ధిని ఆపలేదు
- కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ సర్కారే
- దుమ్ముగూడెం, మణుగూరు ఎన్నికల సన్నాహక సభల్లో మంత్రి తుమ్మల

భద్రాచలం/దుమ్ముగూడెం/ మణుగూరు, ఏప్రిల్ 23: "అడవుల్లో ఉండి మీరు ఎవరి బాగు కోసం పోరాడుతున్నారో మేమూ వారి అభివృద్ధి కోసమే పని చేస్తున్నాం" అని మావోయిస్టులను ఉద్దేశించి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. మావోయిస్టులు ఒకట్రెండుసార్లు తనను చంపుతామని బెదిరించినా మంత్రిగా పనిచేసిన ఏ ఒక్కసారీ భద్రాచలం ఏజెన్సీ అభివృద్ధిని తాను ఆపలేదన్నారు. ఏజెన్సీ అభివృద్ధి కోసమే వచ్చా తప్ప దోపిడీకోసం రాలేదని తాను ఆనాడే నిర్భయంగా తెగేసి చెప్పానన్నారు. దుమ్ముగూడెం మండలంలోని గంగోలులో మంగళవారం భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రజలకోసం మంచి పనులు చేస్తే ల్యాండ్‌మైన్లు కూడా పేలవన్నారు. ఏజెన్సీలోని ఆదివాసీల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తోందని ఈ క్రమంలో సహకారం అందించాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి రాబోతోందన్నారు.

మహబూబాద్ పార్లమెంటు స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన పోరిక బలరాంనాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన నియోజకవర్గ ఓటర్లను అభ్యర్థించారు. నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా స్పందించి పరిష్కరించేందుకు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం, డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్యతో పాటు తాను సైతం అనునిత్యం అందుబాటులో ఉంటామని ప్రకటించారు. మీకు కావాల్సిన పనులను ప్రశ్నించి చేయించుకునే అధికారం మీకు ఉందని మంత్రి తుమ్మల తెలిపారు.

ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక స్థానాలు 15 కాంగ్రెస్‌పరం చేయాలని దీని ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి శక్తి మరింత పెంచాలని ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రభుత్వంగా కాంగ్రెస్ నిలుస్తుందన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో తొలి నుంచి ఎన్నో అభివృద్ధి పనులు గత నాలుగు శాబ్దాల కాలంలో చేసే అవకాశం మంత్రిగా తనకు లభించిందని తుమ్మల పేర్కొన్నారు. భద్రాచలం నుంచి లొట్టిపిట్టగండి వరకు రహదారులు, కల్వర్టులు, వారధులు, సబ్ స్టేషన్లు, ఆసుపత్రులు ఇలా అన్ని రకాల అభివృద్ధి చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న బలరాంనాయక్‌ను పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు ఓటు వేసి ఆశీర్వదించాలన్నారు. రామయ్య ఆశీస్సులతో బలరాంనాయక్ తప్పక విజయం సాధిస్తారని మంత్రి తుమ్మల విశ్వాసం వ్యక్తం చేశారు. సభలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను కాంగ్రెస్‌లో చేరానని తెలిపారు. మహబూబాబాద్ లోకసభ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ తాను పోటీ చేసే స్థానానికి మంత్రి తుమ్మల ఇన్‌చార్జ్‌గా ఉండడం తన అదృష్టమన్నారు. తనను గెలిపిస్తే ఏజెన్సీలో విద్య, వైద్యం, మౌలిక సదుపాయలు, పోడుభూముల పట్టాల సమస్యను పరిష్కరిస్తానన్నారు. సభలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య, టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్, బుడగం శ్రీనివాసు వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాల నాయకులు పాల్గొన్నారు.

### 'సీతారామ'తో సస్యశ్యామలం

పినపాక నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పులుసుబొంత ప్రాజెక్టును ఈ ప్రభుత్వ హాయంలోనే పూర్తి చేసి ప్రారంభిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మణుగూరులో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో మంత్రి తుమ్మల ముఖ్య అతిథిగా హాజరై

(మిగతా 6వ పేజీలో)

### 'మిషన్ భగీరథ'

## డీఈపై వేటు

- తప్పుడు రిపోర్టులు పంపినందుకు ఈఎన్సీ చర్య

6


మహబూబాబాద్‌లో నామినేషన్ దాఖలు చేస్తున్న కవిత

## మాలోతు కవిత నామినేషన్

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 23 : మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి మంగళవారం ఏనిమిది నామినేషన్లు పడ్డాయి. స్వతంత్ర అభ్యర్థిగా బానోత్ ప్రేమ్‌లాల్, బీఆర్ఎస్ అభ్యర్థిగా మాలోతు కవిత (రెండుసెట్లు), ఆధార్ పార్టీ నుంచి జాటోతు రఘు వర్మ, ఆదివాసీ జేఏసీ నుంచి చందా లింగయ్య, సీపీఐ (ఎంల్) న్యూ డెమోక్రసీ నుంచి మోకాళ్ల మురళీకృష్ణ, స్వతంత్ర అభ్యర్థిగా పోరిక శ్యామలనాయక్, స్వతంత్ర అభ్యర్థిగా పడిగే ఎర్రయ్య తమ నామినేషన్‌లను దాఖాలు చేశారు. కాగా, ఇప్పటి వరకు మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంలో ఐదు రోజుల్లో 13 మంది అభ్యర్థులు 19 సెట్లు వేశారు.

## ముగిసిన విద్యా సంవత్సరం

నేటి నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు

6


దమ్మపేటలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి నామా

## మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్

- ఎందుకు గెలిపించామని ప్రజలు బాధపడుతున్నారు
- ఖమ్మం లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు

6


దమ్మపేటలో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ అభ్యర్థి తాండ్ర

## అభివృద్ధి కోసం 'కమలం' గెలవాలి

- అవకాశమిస్తే ఉమ్మడి జిల్లా ప్రగతికి కృషి
- ఖమ్మం లోక్‌సభ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు

6




# మూడుసార్లు ఏకపక్షం

**» ఒకసారి మిశ్రమం » ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గంలో ప్రజల తీర్పు**

**గడిచిన 20ఏళ్లలో ఇప్పటివరకు ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గానికి జరిగిన నాలుగు ఎన్నికల్లో దీని పరిధిలోని ఏడు సెగ్మెంట్ల ఓటర్లు తమదైన శైలిలో తీర్పునిచ్చారు. మూడుసార్లు ఎంపీగా ఎన్నికైన వారికి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు కూడా మెజార్టీని కట్టబెట్టారు. ఒక్క ఎన్నికలో మాత్రం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్లు భిన్నమైన తీర్పునిచ్చారు.**

వైరా, ఏప్రిల్ 23: 2004నుంచి 2019వరకు ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గానికి నాలుగుసార్లు ఎన్నికలు జరిగాయి. ప్రస్తుతం ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలు పునర్విభజన జరుగకముందు 2004లో ఒకసారి, పునర్విభజన తర్వాత ప్రస్తుత అసెంబ్లీ నియోజకవర్గాలతో మూడుసార్లు ఎన్నికలు జరిగాయి. 2004లో జరిగిన 14వ లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో సీపీఎం, సీపీఐ, బీఆర్ఎస్ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి రేణుకాచౌదరి విజయం సాధించారు. ఆమెకు అప్పటి అసెంబ్లీ నియోజకవర్గాలైన ఖమ్మం, పాలేరు, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, సుజాతనగర్, ఇల్లెందు అసెంబ్లీ సెగ్మెంట్లలో పూర్తిస్థాయి మెజార్టీ లభించింది. ఈ ఎన్నికల్లో రేణుకాచౌదరికి 5,15,783 ఓట్లు రాగా టీడీపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావుకు 4,08,470ఓట్లు వచ్చాయి. ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల నుంచి రేణుకాచౌదరికి 1,07,313ఓట్లు మెజార్టీ లభించింది. ఇకపోతే 2009లో 15వ లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో సీపీఎం, సీపీఐ, బీఆర్ఎస్ బలపర్చిన టీడీపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు కాంగ్రెస్ అభ్యర్థి రేణుకాచౌదరిపై విజయం సాధించారు. అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన తర్వాత తొలిసారి ఈ ఎంపీ ఎన్నికలు జరిగాయి. ఖమ్మం ఎంపీ పరిధిలోకి కొత్తగా ఏర్పడిన అశ్వారావుపేట, వైరా నియోజకవర్గాలు చేరాయి. సుజాతనగర్ అసెంబ్లీ నియోజకవర్గం పూర్తిగా రద్దయింది. ఇల్లెందు అసెంబ్లీ నియోజకవర్గం మహబూబాబాద్ ఎంపీ నియోజకవర్గ పరిధిలోకి వెళ్లింది. అయితే ఈ ఎన్నికల్లో విజయం సాధించిన నామా నాగేశ్వరరావుకు 4,69,368ఓట్లు లభించాయి. కాంగ్రెస్ అభ్యర్థి రేణుకాచౌదరికి 3,44,920ఓట్లు రాగా పీఆర్పీ అభ్యర్థి జలగం హేమమాలినికి 1,31,135ఓట్లు లభించాయి. నామాకు 1,24,448ఓట్ల మెజార్టీ లభించింది. ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో కూడా నామాకు పూర్తి ఆధిక్యత లభించింది. ఇకపోతే 2014లో 16వ లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి 10,995ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో సీపీఎం బలపర్చిన పొంగులేటికి 4,18,609ఓట్లు రాగా బీజేపీ మద్దతుతో పోటీచేసిన టీడీపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావుకు 4,07,614ఓట్లు రాగా కాంగ్రెస్ బలపర్చిన సీపీఐ అభ్యర్థి కంకణాల నారాయణకు 1,87,266ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థి షేక్.బుడాన్‌బేగ్‌కు 88,944ఓట్లు లభించాయి. అయితే ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లకుగానూ పొంగులేటికి వైరా, మధిర, పాలేరు, సత్తుపల్లి, అశ్వారావుపేట నియోజకవర్గాల పరిధిలో మాత్రమే మెజార్టీ రాగా ఖమ్మం, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్లలో నామాకు మెజార్టీ ఓట్లు వచ్చాయి. ఇకపోతే 2019లో 17వ లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు 1,67,613ఓట్ల మెజార్టీతో గెలిచారు. నామాకు 5,66,621ఓట్లు రాగా, సీపీఐ మద్దతుతో పోటీచేసిన కాంగ్రెస్ అభ్యర్థి రేణుకాచౌదరికి 3,99,008ఓట్లు లభించాయి. ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కూడా బీఆర్ఎస్ అభ్యర్థి నామాకే మెజార్టీ లభించింది. గత నాలుగు ఎన్నికల్లో అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ప్రధాన పార్టీ అభ్యర్థులకు వచ్చిన ఓట్లు ఇలా ఉన్నాయి.

**2004 ఎంపీ ఎన్నికలు నామా (టీ), రేణుకా (కాం)**

| అసెంబ్లీ సెగ్మెంట్ | కాంగ్రెస్ | టీడీపీ | కాంగ్రెస్ మెజార్టీ |
|---|---|---|---|
| ఖమ్మం | 89,836 | 60,318 | 29,518 |
| కొత్తగూడెం | 73,340 | 49,971 | 23,369 |
| సత్తుపల్లి | 86,345 | 82,417 | 3,928 |
| మధిర | 75,040 | 60,007 | 15,033 |
| పాలేరు | 77,488 | 56,985 | 20,503 |
| సుజాతనగర్ | 72,743 | 61,543 | 11,200 |
| ఇల్లెందు | 40,991 | 37,229 | 3,762 |
| లభించిన ఓట్లు | 5,15,783 | ,08,470 | 1,07,313 |

**2014 ఎంపీ ఎన్నికలు పొంగులేటి(వైసీపీ), నామా( టీడీపీ)**

| అసెంబ్లీ | వైసీపీ | టీడీపీ | మెజార్టీ |
|---|---|---|---|
| ఖమ్మం | 53,763 | 74,960 | 21,197(టీడీపీ) |
| కొత్తగూడెం | 35,859 | 39,126 | 3,267(టీడీపీ) |
| సత్తుపల్లి | 87,013 | 77,920 | 9,093(వైసీపీ) |
| మధిర | 68,185 | 55,890 | 12,295(వైసీపీ) |
| పాలేరు | 62,063 | 59,418 | 2,645(వైసీపీ) |
| వైరా | 58,628 | 49,550 | 9,078(వైసీపీ) |
| అశ్వారావుపేట | 53,098 | 50,750 | 2,348(వైసీపీ) |
| లభించిన ఓట్లు | 4,18,609 | 4,07,614 | 10,995(వైసీపీ) |

**2009 ఎన్నికలు నామా (టీ), రేణుకాచౌదరి (కాం)**

| అసెంబ్లీ | టీడీపీ | కాంగ్రెస్ | టీడీపీ మెజార్టీ |
|---|---|---|---|
| ఖమ్మం | 88,499 | 36,206 | 52,293 |
| కొత్తగూడెం | 51,194 | 43,692 | 7,502 |
| సత్తుపల్లి | 80,882 | 62,292 | 18,590 |
| మధిర | 69,290 | 59,641 | 15,076 |
| పాలేరు | 70,189 | 58,488 | 11,701 |
| వైరా | 58,835 | 40,608 | 18,227 |
| అశ్వారావుపేట | 48,496 | 41,509 | 6,987 |
| లభించిన ఓట్లు | 4,69,368 | 3,44,920 | 1,24,448 |

**2019 ఎంపీ ఎన్నికలు నామా (బీ), రేణుకా చౌదరి (కాం)**

| అసెంబ్లీ | బీఆర్ఎస్ | కాంగ్రెస్ | బీఆర్ఎస్ మెజార్టీ |
|---|---|---|---|
| ఖమ్మం | 95,001 | 69,979 | 25,022 |
| కొత్తగూడెం | 73,394 | 55,345 | 18,049 |
| సత్తుపల్లి | 95,423 | 63,486 | 31,937 |
| మధిర | 81,932 | 63,134 | 18,798 |
| పాలేరు | 92,082 | 57,208 | 34,874 |
| వైరా | 65,819 | 58,139 | 7,680 |
| అశ్వారావుపేట | 62,970 | 31,717 | 31,253 |
| లభించిన ఓట్లు | 5,66,621 | 3,99,008 | 1,67,613 |

# ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

**» ఓటరు చైతన్యం కోసం యాత్ర**

**» ప్రారంభించిన కలెక్టర్ గౌతమ్**

ఖమ్మంకలెక్టరేట్, ఏప్రిల్ 23: ప్రజాస్వామ్య పతిష్ఠతకు ఓటుహక్కు ఉన్న ప్రతిఒక్కరు ఓటువేసేలా, ఓటర్లలో చైతన్యం కోసం జిల్లా వ్యాప్తంగా యాత్ర చేపట్టడం అభినందనీయమని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ వద్ద ఓటరు చైతన్యం కోసం కల్లూరు మండలం, చెన్నూరు మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు డి. సుధాకర్‌రావు చేపట్టిన చైతన్యయాత్రను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఓటు ప్రాముఖ్యత, ఓటరుగా బాధ్యత, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల అంశాలుగా రూపొందించిన పాటలతో ఓటర్లలో అవగాహన చైతన్యం కలగించాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటుహక్కు ఉన్న ప్రతి పౌరులు తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ముఖ్య ప్రణాళికాధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా ఉపాధికల్పన అధికారి కొండపల్లి. శ్రీరామ్, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, అధికారులు పాల్గొన్నారు.



చైతన్య యాత్రను ప్రారంభిస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్

# పోలింగ్ బూత్‌లలో సౌకర్యాలు కల్పించాలి

**» అదనపు కలెక్టర్ మధుసూదన్**

**» సరిహద్దు చెక్‌పోస్టుల తనిఖీ**

ఎర్రుపాలెం, ఏప్రిల్ 23: మండలంలో మీనవోలు గ్రామంలో పోలింగ్ బూత్‌లను, సరిహద్దుల్లో చెక్‌పోస్టులను అదనపు కలెక్టర్ మధుసూదన్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మీనవోలు గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పథకం ద్వారా జరుగుతున్న పాఠశాల అభివృద్ధి పనులకు పరిశీలించారు. పోలింగ్ బూత్‌లలో విద్యుత్, తాగునీరు, టాయిలెట్స్ లాంటి మౌలిక అవసరాలకు ఇబ్బది లేకుండా చూడాలని అధికారులను సూచించారు. రెండు రోజుల్లో పోలింగ్ బూత్‌ల అభివృద్ధికోసం కేటాయించిన లక్షరూపాయల నిధులతో కావాల్సిన పనులను పూర్తిచేయాలనీ పాఠశాల హెచ్‌ఎంని ఆదేశించారు. అనంతరం ఎర్రుపాలెంలో బోర్డర్ చెకపోస్టులను పరిశీలించారు. వాహనాలను తనిఖీచేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మన్నే ఉషాశారద, ఎంపీడీవో బి.సురేందర్, రెవెన్యూ ఆర్ఐ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ బూత్ పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

# ఈ సారీ 22 రోజుల ఉత్కంఠ తప్పదు

ఖమ్మం కలెక్టరేట్, ఏప్రిల్ 23: ఎన్నికలు ముగియగానే ఎవరు గెలుస్తారు? ఎవరు ఓడతారోనని అభ్యర్థులతో పాటు వారి అనుచరులు, ప్రజలకు ఆత్రుత ఉంటుంది. దేశ రాజకీయాలను శాసించే ప్రస్తుత ఎన్నికలపై అందరికీ ఆసక్తి నెలకొంది.

● 2019లో జరిగిన సాధారణ పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ జరిగిన 42 రోజుల తర్వాత ఫలితాలు ప్రకటించారు. అప్పట్లో ఏప్రిల్ 11న పోలింగ్ జరగ్గా మే 23న ఓట్ల లెక్కించారు. ఈసారి ఎన్నికల్లో ఫలితాల కోసం 22 రోజులు వేచి ఉండాల్సిందే సాధారణ పార్లమెంట్ ఎన్నికలు మనకు మే 13న ఎన్నికలు జరిగితే జూన్ 4న ఫలితాలు వెల్లడిస్తారు. అందుకే ఈ సారి 22 రోజులు ఉత్కంఠ తప్పదు.

# మధిరలో పెరిగిన ఓటర్లంతా మహిళలే..

**నియోజకవర్గంలో స్వల్పంగా పెరిగిన ఓటర్లు**

మధిర, ఏప్రిల్ 23: మధిర నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య స్వల్పంగా పెరిగింది. పెరిగిన ఓటర్లంతా మహిళలే కావడం విశేషం. గత శాసన సభ ఎన్నికల కన్నా పార్లమెంట్ ఎన్నికల నాటికి 831మంది ఓటర్లు పెరిగారు. వీరంతా మహిళాఓటర్లే కావడం. యాధృచ్ఛకంగా జరిగినా పురుష ఓటర్లు ఒక్కరూ పెరగకపోవడం చర్చనీయాంశమైంది.



గత శాసనసభ ఎన్నికల్లో మధిర ఓటర్లు 2,21,326మంది ఉన్నారు. వీరిలో పురుషులు 1,07,111 మంది ఉండగా మహిళలు 1,14,206మంది, ఇతరులు 9మంది ఉన్నారు. ప్రస్తుతం పెరిగిన ఓటర్లతో పరిశీలిస్తే మొత్తం నియోజకవర్గంలో 2,22,157 మంది ఉన్నారు. వీరిలో పురుషులు యథాతదంగా 1,07,111 మందే ఉండగా మహిళలు మాత్రం 831మంది పెరిగి 1,15,036 మందికి చేరింది. ఇతరులు ఒకరు పెరిగి 10కి చేరింది. తొలిసారిగా ఓటుహక్కు పొందిన 18,19 సంవత్సరాలవయస్సుగల యువ ఓటర్లు ఇప్పటివరకు 7,032 మంది ఉన్నారు.

**మండలాల వారీగా ఓటర్లు వివరాలు..**

మధిర మండలంలో 56,754 మంది (పు.27,290-స్త్రీ.29,458, ఇతరులు6), ముదిగొండ మండలంలో 48,212 మంది (పు.23,139-స్త్రీ.25,071, ఇతరులు2), చింతకాని మండలంలో 41,159మంది (పు.19,737-స్త్రీ.21,422, ఇతరులు0), బోనకల్ మండలంలో 36,005మంది (పు.17,468-స్త్రీ.18,536, ఇతరులు1), ఎర్రుపాలెం మండలంలో 40,027మంది (పు.19477-స్త్రీ.20,549, ఇతరులు1) ఉన్నారు. వీరికి గాను పోలింగ్ స్టేషన్లు 268 ఏర్పాటుచేస్తున్నట్లు తహసీల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు.

## ‘మిషన్ భగీరథ’ డీఈపై వేటు

**» తప్పుడు రిపోర్టులు పంపినందుకు ఈఎన్సీ చర్య**

భద్రాచలం ఏప్రిల్ 23: మిషన్ భగిరథ గ్రిడ్ భద్రాచలం సబ్ డివిజన్ డీఈ ఏసుబాబును సస్పెండ్ చేస్తూ మిషన్ భగిరథ ఈఎన్సీ కృపాకర్‌రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మిషన్ భగిరథ గ్రిడ్ భద్రాచలం సబ్‌డివిజన్ పరిధిలోని దుమ్ముగూడెం మండలంలో పలు గ్రామాలకు నీరు రాకుండానే వస్తున్నట్లుగా స్థానిక సిబ్బంది నుంచి డీఈ ఏసుబాబు ధ్రువీకరణపత్రాలు సేకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ తప్పుడు రిపోర్టులను అతడు ఉన్నతాధికారులకు పంపినట్లు సమాచారం. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో డీఈ ఏసుబాబుపై శాఖపరమైన చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే డీఈని సస్పెండ్ చేసినట్లు సమాచారం.

# అభివృద్ధి కోసం కమలం గెలవాలి

**» అవకాశమిస్తే ఉమ్మడి జిల్లా ప్రగతికి కృషి**

**» ఖమ్మం లోక్‌సభ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు**

**» దమ్మపేట, వేంసూరు మండలాల్లో ఎన్నికల ప్రచారం**

దమ్మపేట, ఏప్రిల్ 23: ఉమ్మడి జిల్లా అభివృద్ధి కొనసాగాలంటే బీజేపీ గెలవాలని ఆ పార్టీ లోక్‌సభ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు అన్నారు. మంగళవారం దమ్మపేట, వేంసూరు మండలాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దమ్మపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన బీజేపీ ఎన్నికల కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. వినోద్‌రావు మాట్లాడుతు గత పాలకులు దమ్మపేట మండల వృద్ధిని పట్టించుకోలేదని తనను గెలిపిస్తే పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తానని ఈప్రాంతంలో పామాయిల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీజేపీ ఖమ్మం లోక్‌సభ అభ్యర్థిగా పోటి చేస్తున్న తనను వినోద్‌రావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలంటే కమలం గుర్తుపై ఓటు వేసి బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్, ఉడతనేని విశ్వేశ్వరరావు, మండలపార్టీ అధ్యక్షులు చెన్నారావు, మడివి రవి, దారా నాగేశ్వరరావు, బాలాజి పాల్గొన్నారు.



వేంసూరులో వినోద్‌రావు ప్రచారం

**ఖమ్మాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతా**

వేంసూరు: ఎంపీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఖమ్మాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతానని బీజేపీ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి తాండ్ర వినోదరావు పేర్కొన్నారు. మంగళవారం మర్లపాడులో షాపుల చుట్టూ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మూడోసారి మోడీ ప్రధాని కావడం తథ్యమని పేర్కొన్నారు. కేంద్రంలో నిధులు ఇచ్చే వారు ఉన్నప్పటికీ ఇక్కడకు తీసుకువచ్చి ఖమ్మంజిల్లాను అభివృద్ధి చేసేవారు లేరని పేర్కొన్నారు. తనను గెలిపిస్తే ఖమ్మంజిల్లాకు పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నంబూరి రామలింగేశ్వరరావు, వీరంరాజు, మట్టా ప్రసాద్, పర్సా రాంబాబు, బాలకృష్ణారెడ్డి, రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

**» మీ ఇంటి ఆడబిడ్డగా నన్ను ఆశీర్వదించాలి**

**» మహబూబాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ మాలోతు కవిత**

మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 23 : ఎన్నికల హామీలను తుంగలో తొక్కి, మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్‌ను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి.. తగిన బుద్ధి చెప్పాలని మానుకోట బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ మాలోతు కవిత పిలుపునిచ్చారు. మహబూబాబాద్ ఎంపీ క్యాంపు కార్యాలయం ఎదుట పార్లమెంటరీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై విశ్వాసం సన్నగిల్లిందని, అందుకు ఉదాహరణ మానుకోటలో సీఎం రేవంత్‌రెడ్డి సభనేనని చెప్పారు. ప్రజా గొంతుక బీఆర్ఎస్ ఎంపీలను గెలిపించుకోవాలని కోరారు. మీ ఇంటి ఆడబిడ్డగా తనను ఆశీర్వదించి పార్లమెంట్‌కు పంపిస్తే ప్రజలపక్షాన పోరాడుతానని స్పష్టం చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ పాలనలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలయ్యాయని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ గిరిజన జిల్లా మానుకోట అభివృద్ధికి కేసీఆర్ వందల కోట్ల నిధులిచ్చారని చెప్పారు. ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ఇష్టారీతిన మాట్లాడితే సహించేది లేదన్నారు. సమావేశంలో మానుకోట, ములుగు జడ్పీచైర్‌పర్సన్‌లు అంగోతు బిందు, బడేటి నాగజ్యోతి, మాజీ ఎమ్మెల్యేలు డీఎస్. రెడ్యానాయక్, బానోత్ శంకర్‌నాయక్, రేగ కాంతారావు, పెద్ది సుదర్శన్‌రెడ్డి, హరిప్రియ, మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి , వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, బానోత్ రవికుమార్, డీఎస్. రవిచంద్ర, మర్రి రంగారావు, టీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, కేఎస్ఎన్.రెడ్డి, ముత్యం వెంకన్న, ఎమ్డీ. ఫరీద్, అయూబ్, బూర్ల ప్రభాకర్‌గౌడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మహబూబాబాద్ ఎంపీ కవిత


# మేం ప్రజల కోసమే పోరాడుతున్నాం..

(5వ పేజీ తరువాయి)

మాట్లాడారు. మణుగూరులో రేగులగండి, అశ్వాపురం మండలంలో తుమ్మల చెరువును అభివృద్ధి చేసి సాగుభూమిని సస్యశ్యామం చేస్తామని భరోసా ఇచ్చారు. సీతారామ, సీతమ్మసాగర్‌తో ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో పామాయల్ పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేస్తానని తుమ్మల హామీ ఇచ్చారు. దేశ సమైగ్రతను కాపాడేందుకే రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారన్నారు. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో వామపక్షాలు కాంగ్రెస్‌తో చేతులు కలిపాయన్నారు. లోక్‌సభ ఎన్నికల్లోనూ సహకరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాంగ్రెస్ తరుపున వామపక్ష నేతలను కోరారన్నారు.

**మావోయిస్టుల ఇలాకాలో తుమ్మల పర్యటన**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం తొలుత భద్రాచలం వచ్చి అనంతరం దుమ్ముగూడెం మండలం గంగోలులో జరిగిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గస్థాయి సమావేశంలో మాట్లాడారు. అనంతరం మంత్రి ఆయన మావోయిస్టు ఇలాకాలో పర్యటించారు. పూర్తిగా మావోయిస్టుల ప్రభావిత ప్రాంతాలైన మారాయిగూడెం, లచ్చిగూడెం మీదుగా కొత్తపల్లికి చేరుకున్నారు. ఇదే సమయంలో కొత్తపల్లి-లక్ష్మీపురం మధ్యలో ఉన్న ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాన్ని దర్శించగా అక్కడ ఆదివాసీలు మేళతాళాలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. ముత్యాలమ్మ తల్లి ఆలయంలో తుమ్మల ప్రత్యేక పూజలు నిర్వహించారు. భోజనం అనంతరం లక్ష్మీపురం, నెల్లిపాక, గుండాల మీదుగా భద్రాచలం చేరుకున్నారు.



కొత్తపల్లి ప్రాంతంలో పర్యటిస్తున్న మంత్రి తుమ్మల

# ముగిసిన విద్యాసంవత్సరం

**● నేటి నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు**

**● పునః ప్రారంభం జూన్ 12**

ఖమ్మం ఖానాపురం హవేలి ఏప్రిల్ 23: విద్యాసంవత్సరం ముగియడంతో పాఠశాలలకు బుధవారం నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. మంగళవారం చివరి పనిదినం కావడంతో జిల్లాలోని ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు హాస్టల్స్ ఖాళీ చేసి విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి ఇంటిబాట పట్టారు. నగరంలోని పాత బస్టాండ్... విద్యార్థులు, వారి తల్లితండ్రులతో కిటకి టలాడింది. ఇదిలావుండగా కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు ఆన్‌లైన్ ప్రోగ్రెస్ కార్డులు అందించలేదని తెలిసింది. కేవలం మార్కులే ఇచ్చారని పలువురు విద్యార్థులు తెలిపారు. జూన్ 12న తిరిగి పాఠశాలలు తెరుచుకోనున్నాయి.



# మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్

**» ఎందుకు గెలిపించామని ప్రజలు బాధపడుతున్నారు**

**» ఈ ప్రభుత్వం ఎంతకాలం ఉంటుందో తెలియదు**

**» ఖమ్మం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు**

**» దమ్మపేట, సత్తుపల్లి, నేలకొడపల్లిలో ఎన్నికల ప్రచారం**

దమ్మపేట/సత్తుపల్లి/ నేలకొండపల్లి ఏప్రిల్ 23: కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరావు విమర్శించారు. దమ్మపేట మండల బీఆర్‌పార్టీ పార్లమెంట్ ఎన్నిక సన్నాక సమావేశం మంగళవారం మండలపార్టీ అధ్యక్షుడు దొడ్డాకుల రాజేశ్వరరావు అధ్యక్షతన దమ్మపేటలో జరిగింది. నామా మాట్లాడుతు పదిసంత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల అభివృద్ధి కృషి చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కల్యాణలక్ష్మికి తులం బంగారం, ఏక కాలలంలో రెండులక్షల రుణమాపి లాంటి మోసపూరిత వాగ్ధాలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 420 పథకాలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. భద్రాచలం- కొవ్వూరు రైల్వే లైన్ కోసం పోరాటం చేసి మంజూరు చేశానని అధి సత్తుపల్లి వరకు వచ్చిందని ఆంధ్రప్రదేశ్ విడిపోవటం ఆంధ్రప్రభుత్వం సహకరించకపోవటంవల్ల కొవ్వూరు వరకు రైల్వే సాధ్యపడలేదన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిపించేందుకు కృషి చేయాలని నామా విజ్ఞప్తి చేసారు. అంతకు ముందు బీఆర్ఎస్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు మాట్లాడుతు పార్లమెంట్ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కూలిపోతోందో తెలియదని అందువల్లె కాంగ్రెసు నాయకులు దేన్ని వదలకుండా దోచుకుంటన్నారని ఆరోపించారు. మాజీఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మాట్లాడారు. పరిశీలకులు తాళ్ళూరి జీవన్‌కుమార్, మాజీ సొసైటి అధ్యక్షుడు రావు జోగేశ్వరరావు, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, ముకలపల్లి జడ్పీటీసీ సున్నం నాగమణి, వగ్గెల పూజ, గారపాటి సూర్యనారాయణ, మండలపార్టీ ప్రధాన కార్యదిర్శి దొడ్డా రమేష్, అంకత మహేశ్వరరావు, తూతా నాగమణి, దారా యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

**సమావేశానకి జడ్పీటీసి పైడి డుమ్మా**

దమ్మపేటలో పార్లమెంట్ ఎన్నిక సన్నాహక సమావేశానికి దమ్మపేట జడ్పీటీసి పైడి వెంకటేశ్వరావు సమావేశానకి రాకుండా డుమ్మా కొట్టారు. దీంతో సమావే శంలో సర్వత్రా పైడి వెంకటేశ్వరరావు రాకపోవటా నకి గల కారణాలపై సమావేశానికి వచ్చిన వారు పలువురు ఆసక్తి చర్చించారు.



**శక్తివంచన లేకుండా కృషిచేయాలి: నామా**

సత్తుపల్లి: ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన విధానం ఓటర్లకు వివరిస్తూ తన గెలుపునకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని యువతకు బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా, యువ విభాగ ముఖ్య నాయకుల ఆత్మీయ సన్నాహక సమావేశం నిర్వహించారు. సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నా రు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి కేసీఆర్ నేతృత్వంలో తెలంగా ణా రాష్ట్రంలో జరిగిందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వివరించారు. ప్రతిఒక్క రూ ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి ప్రజలను చైతన్య పరచి నామా గెలుపునకు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్‌పర్సన్ కూసంపూడి మహేష్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల కమిటీ అధ్యక్షులు ఎస్‌కే.రఫీ, యాగంటి శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రశ్నించే గొంతుక పార్లమెంటులో ఉండాలి**

నేలకొండపల్లి: శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజలకిచ్చిన మోసపూరిత హామీలు, వాగ్దానాల వల్లనే బీఆర్ఎస్ ఓటమి పాలయ్యిందని ఖమ్మం పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎంపీ నామా నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం రాత్రి నేలకొండపల్లిలోని వాసవీభవన్‌లో పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగిన మండలస్థాయి విస్తృతస్థాయి సమావేశంలో నామా పాల్గొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినాలుగు నెలలైందని, ఇప్పటి వరకు ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ప్రశ్నించే గొంతుక పార్లమెంటులో ఉండాలన్నారు. బీఆర్ఎస్ ఉంటేనే తెలంగాణ సమస్యలపై పోరాడతామన్నారు. డబ్బుంటే ఏదైనా చేయవచ్చన్న అహంకారంతో కొంతమంది రాజకీయాల్లోకి వచ్చారని, అటువంటి వాళ్లకు బుద్ది చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని పరోక్షంగా మంత్రి శ్రీనివాసరెడ్డిను ద్దేశించి అన్నారు. కాంగ్రెస్‌కు ఖమ్మంలో నిలబెట్టటానికి ఇంత వరకు అభ్యర్థి దొరకలేదని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ ప్రజాసేవ చేయటానికి పదవులే అవసరం లేదని, ప్రజలకు అందుబాటులో ఉంటే ఏదైనా సాధించవచ్చని ఆయన అన్నారు. శాసనసభ ఎన్నిల్లో జరిగిన పొరపాట్లు పునరావృతం గాకుండా కార్యకర్తలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యే కందాల మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా అందరికీ అందుబాటులో ఉన్నానని, తన దగ్గరకు వచ్చిన ప్రతి వానికి లేదనకుండా సహాయం అందించానని, అయినప్పటికీ ప్రజలు ఎందుకో తనను నమ్మలేదని మాజీ ఎమ్మెల్యే కందాళ ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడారు. సమావేశంలో డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, శాఖమూరి సతీష్ పాల్గొన్నారు.

**నామా గెలుపును బాధ్యతగా తీసుకోవాలి: వద్దిరాజు**

ఖమ్మం కార్పొరేషన్: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా నామా నాగేశ్వరరావును గెలిపించుకోవాల్సిన బాధ్యతను ప్రతీ ఒక్కరు తీసుకోవాలని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. మంగళవారం రాత్రి ఖమ్మంలోని వద్దిరాజు నివాసంలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నామా, వద్దిరాజులను ఘజమాలతో సత్కరించారు. మాజీ ఎమ్మెల్యేలు సండ్ర, కందాల పాల్గొన్నారు.

# ఎంసెట్ తరగతులేవీ!

- గత ఏడాది ప్రభుత్వ కళాశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించిన వైనం
- ఆర్థికభారంతో ప్రైవేట్‌గా శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు



ఖమ్మం ఖానాపురం హవేలీ, ఏప్రిల్ 23: ఎంసెట్‌లో మంచి ర్యాంకులు సాధిస్తే టాప్ పది కళాశాలల్లో సీట్లు సాధించేందుకు మొదటిగా ప్రభుత్వ కళాశాల విద్యార్థులకే అవకాశాలు ఉంటాయి. దీనిని దృష్టిలో పెట్టుకొనే ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లో ప్రత్యేక ఎంసెట్ తరగతులను ఏర్పాటు చేసి విద్యార్థులకు శిక్షణ అందించాలని తెలిపింది. కాని గత ఏడాది ప్రత్యేక తరగతులు నిర్వహించిన జిల్లా అధికారులు ఈ ఏడాది ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎంసెట్ శిక్షణ అం దించేందుకు ముందుకు రాకపోవడంతో, ప్రభుత్వ కళాశాలలో చదివే పేద విద్యార్థులకు ఎంసెట్‌లో ర్యాంకులు సాధించేందుకు అవకాశం లేకుండా పోయింది. పేద, మధ్య తరగతి కుంటుంబాలకు చెందిన విద్యార్థులు ప్రై వేటులో ఆర్థిక సమస్యల కారణంగా శిక్షణ తీసుకోలేక ఇబ్బందులు పడుతున్నారనే ఆలోచనలతో ప్రభుత్వం ఉచిత ఎంసెట్ శిక్షణను ప్రభుత్వ కళాశాలలోనే అందించాలని ఆదేశించినప్పటికీ జిల్లా ఇంటర్మీడియట్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులకు ఎంసెట్ శిక్షణ అందని ద్రాక్షలాగే మిగిలింది. ప్రస్తుతం జిల్లాలోని ఏఒక్క ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రత్యేక ఎంసె ట్ తరగతులను నిర్వహించిన దాఖలాలు కనిపించడంలేదు. ప్రభుత్వ కళాశాలలకు దూర ప్రాంతాల నుంచి విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో రాకపోకలు సాగిస్తున్నారు. సమయానికి బస్సులు లేకపోవడంతో చాలా మంది తరగతులకు హాజరుకావడం లేదు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ కళాశాలలను ముందుకు తీసుకెళ్లాలన్న ప్రతిపాదనను జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకొనే పరిస్థితిల్లో లేరనే చెప్పవచ్చు.

జిల్లాలో మొత్తం 20 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదివేవారు 5,303 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 1,677, ఒకేషనల్ విద్యార్థులు 935 మొత్తం 2,612 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు జనరల్ 1,821 మంది, ఒకేషనల్ 870 మంది, మొత్తం 2,691 మంది ఉన్నారు.. వీరికి ఉదయం, సాయంత్రం వేళల్లో తరగతుల వారీగా బోధించాల్సిన అధ్యాపకులు ఆదిశగా ప్రయత్నాలు చేయలేదు.

బీసీ గురుకులాల్లో ఎంసెట్‌కు ప్రత్యేక శిక్షణను అందిస్తున్న అధికారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఎందుకు ఎంసెట్ ఉచిత శిక్షణ అందించడంలేదో తెలియని పరిస్థితి. జిల్లాలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌కు, ఇంటర్మీడియట్ జిల్లా అధికారికి సమన్వయ లోపం కారణంగా ఈ ఏడాది ఎంసెట్ ఉచిత శిక్షణ అందించలేదనే వాదనలు వినపడుతున్నాయి.

ఈ ఏడాది ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఎంసెట్ ఉచిత శిక్షణ అందక ప్రైవేటు శిక్షణా కేంద్రాలలో అప్పులు చేసి మరి కొందరు విద్యార్థులు చేరుతున్నారని, మరి కొందరు ఆర్థిక సమస్యల కారణంగా ఇంట్లోనే చదువుతున్నట్లు తెలుస్తోంది. జిల్లా ఇంటర్మీడియట్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు ఎంసెట్ శిక్షణ లేకుండా పోయిందని తెలుస్తుంది.

# మహిళలు స్వశక్తితో ఎదగాలి

- ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్



వస్తువులను ఆవిష్కరిస్తున్న పీవో ప్రతీక్‌జైన్

భద్రాచలం, ఏప్రిల్ 23: గిరిజన మహిళలు ఇంటి పట్టునే ఉండి సమయాన్ని వృధా చేయకుండా స్వశక్తితో ఇంటి అవసరాలకు సంబంధించిన వస్తువులను తయారు చేసి అమ్మకం చేసి ఆర్థికంగా ఎదగాలని ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఓంశక్తిగ్రూప్ ఆదివాసీ బృందం మహిళలు తయారు చేసిన సెంట్ ఫినాయిల్, క్యాండిల్స్ వస్తువులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ 20 మంది ఆదివాసీ మహిళలు ఒక గ్రూపుగా ఏర్పాటు చేసుకొని డబ్బు సమకూర్చుకొని ఇంటి వద్ద సొంతంగా సరుకులను తయారు చేసుకొని వాటిని అమ్మాలని అన్నారు. సీఆర్‌పీఎఫ్ 131 బెటాలియన్ కమాండెంట్ రితీష్ ఠాగూర్, ప్రీతి శ్రీ ఆధ్వర్యంలో ఈ వస్తువుల తయారీ శిక్షణను తీసుకున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ కమాండెంట్ ప్రీతి శ్రీ, గ్రూపు మహిళలు సీతామహాలక్ష్మి, లత, హర్షిని, వసుంధర, తిరుమల, రాజ్యలక్ష్మి, హరిణి, వసంత, అనసూయ పాల్గొన్నారు.

పెరటి తోటలను పెంచుకొని జీవనాధారం పెంపొందించుకోవచ్చని ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో భారత రూరల్ లవ్లీ ఫుడ్ ఫౌండేషన్ ద్వారా ఈజీఎస్ ద్వారా గిరిజనులకు ఉపయోగపడే వివిధ రకాల వనరులపై ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్‌రాజు, ఎస్ సురేష్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 25 నుంచి ఓపెన్ పరీక్షలు

- పరీక్షలకు హాజరుకానున్న 2,063 మంది విద్యార్థులు

ఖమ్మం ఖానాపురంహవేలి ఏప్రిల్ 23: తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించే పదోతరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈ నెల 25 నుంచి మే 2 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పాపారావులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలు ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్స్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు మే 3 నుంచి 10తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పదోతరగతి పరీక్షలకు ఐదు పరీక్షా కేంద్రాలలో 955 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్‌కు ఐదు పరీక్షా కేంద్రాలలో నిర్వహించనున్నండగా 1,108 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. మొత్తం పది పరీక్షా కేంద్రాలలో 2,063 మంది పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు.

పదోతరగతి పరీక్షా కేంద్రాలు: మాంట్ ఫోర్ట్ హైస్కూల్ ఖమ్మం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇందిరానగర్ ఖమ్మం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల మామిళ్లగూడెం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల రాజేంద్రనగర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నయాబజార్.

ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలు: ప్రభుత్వ ఉన్నత పాఠశాల రిక్కాబజార్, ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల ఖమ్మం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల శాంతినగర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్ఎస్‌సీ కాలనీ ఖమ్మం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల గాంధీనగర్ ఖమ్మంలలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## బాలల సాహిత్య పుస్తకాల ఆవిష్కరణ

- తెలుగు బుక్ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నాగపల్లి పాఠశాల నమోదు


నాగుపల్లి పాఠశాలలో బాలసాహిత్య పుస్తకాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

దమ్మపేట, ఏప్రిల్ 23: సామాజిక అంశాలే ఇతి వృత్తాలుగా భద్రాద్రి జిల్లా దమ్మపేట మండలం నాగుపల్లి విద్యార్థులు రచించిన బాల సాహిత్య పుస్తకాలను మంగళవారం పాఠశాలలో ఆవిష్కరించారు. ప్రధాన ఉపాధ్యాయురాలు బజ్జూరి సరళ అధ్యక్షతన తెలుగు ఉపాధ్యాయురాలు, కవయిత్రి ఉరిమళ్ల సునంద ఆధ్వర్యంలో ఎంఈవో లక్ష్మి 'నవీన కథావనం' పుస్తకాన్ని, బజ్జూరి సరళ 'నాగుపల్లి కథాకదంబం' పుస్తకాన్ని, తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సీఈవో బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి 'పెద్దయ్యాక' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ నాలుగు పుస్తకాల సమీక్షల సమాహారాన్ని పాఠశాల విద్యార్థులు ఆవిష్కరించారు. సాయి నవీన 20కథలతో ఒక పుస్తకాన్ని రాయగా 35మంది విద్యార్థులు కలిసి పెద్దయ్యాక (ఆశలకు రెక్కలు తొడిగితే) పుస్తకాన్ని రాశారు. 'నాగుపల్లి కథాకదంబం' పేరుతో 20 కథలను ఆసీఫా, చాందినీ, ఉదయశ్రీ, పల్లవి, రామ్ చరణ్ తేజ, కీర్తి, ఉమ రచించారు. ఈ సందర్భంగా పలువురు సాహితీ వేత్తలు మాట్లాడుతూ బాల సాహిత్యంలో వస్తున్న ఆధునిక మార్పును విద్యార్థులు నిశితంగా పరిశీలించి కథలుగా మలచడం విశేషమన్నారు.

నాగుపల్లి పాఠశాల తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నమోదైంది. ఆ సంస్థ వ్యవస్థాపక ఛైర్మన్ చింతపట్ల వెంకటాచారి ప్రత్యేక ప్రశంశాపత్రాన్ని పంపారు. ఏడాది వ్యవధిలోనే ఏడు పుస్తకాలను ప్రచురించి నాగుపల్లి ప్రభుత్వ పాఠశాల ఘనత దక్కించుకుందని సీఈవో బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత మధుసూదనరాజు ప్రశంసించారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలందించాలి

- టీఎస్ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి


సింగరేణి అధికారులతో కలిసి సోలార్‌ప్లాంట్‌ను పరిశీలిస్తున్న ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి

సత్తుపల్లిరూరల్, ఏప్రిల్23: ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని టీఎస్ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో పర్యటనలో భాగంగా ఖమ్మం వెళ్తున్న సందర్భంగా సత్తుపల్లి విద్యుత్ డివిజన్ పరిధిలో ఆగి వెళ్లారు. ఈ సందర్భంగా గంగారం రూరల్ సెక్షన్, సత్తుపల్లి డీఈఈ కార్యాలయాలను ఆయన సందర్శించారు. డివిజన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. డివిజన్ పరిధిలో ఓవర్‌లోడ్ పీటీఆర్ఎస్ (ట్రాన్స్‌ఫార్మర్) ప్రతిపాదనలు పంపించమని సూచించారు. అలాగే కిష్టాపురం సబ్‌స్టేషన్ నుంచి కందుకూరు సబ్‌స్టేషన్ మధ్య లింక్ లైన్ ప్రతిపాదనలు పంపించమని కోరారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో డీఈఈ ఎల్.రాములు, ఏడీఈ ప్రసాద్, ఏఈలు శరత్‌బాబు, సుజాత, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

### కొత్తగూడెంలో సోలార్‌ప్లాంట్ పరిశీలన

కొత్తగూడెంటౌన్, ఏప్రిల్ 23: కొత్తగూడెం ఏరియాలోని 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను మంగళవారం సింగరేణి అధికారులతో కలిసి ఎన్‌పీడీసీఎల్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.వరుణ్‌రెడ్డి(ఐఏఎస్) సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు సింగరేణి డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ, కొత్తగూడెం ఏరియా మేనేజర్ ఎం.షాలేంరాజులు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ విస్తీర్ణం, ఉత్పత్తి చేస్తున్న విద్యుత్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సింగరేణిలో ముందుముందు ప్రారంభించబోతున్న 232 మెగావాట్ల సోలార్‌ప్లాంట్, పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్, పవన విద్యుత్ ప్లాంట్ వివరాలను ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమం లో జీఎం సోలార్ జానకిరామ్, జీఎండబ్ల్యూఅండ్ ఈఎం ఫ్రిజ్రాల్డ్, ఏజీఎం దుర్గాప్రసాద్, మణుగూరు ఏరియా ఏజీఎం నర్సిరెడ్డి, ఎస్ఓటు డైరెక్టర్ కెవిరావు పాల్గొన్నారు.

## ఒక్కరోజే లక్షమంది

- జిల్లా వ్యాప్తంగా ఉపాధిహామీ పనికెళ్లిన కూలీలు
- అభినందించిన కలెకర్ వీపీ. గౌతమ్

ఖమ్మంసంక్షేమవిభాగం, ఏప్రిల్23: జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి నెలలోనే మంగళవారం ఒక్క రోజే జిల్లా వ్యాప్తంగా లక్ష మంది కూలీలు ఉపాధిహామీ పనిని సద్వినియోగం చేసుకున్నారని జిల్లా కలెక్టర్ వీపీ.గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఈజీఎస్ సిబ్బంది జిల్లాలో జాబ్‌కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కల్పించాలని కోరారు. ఉపాధిహామీ పథకాన్ని సక్రమంగా నిర్వహిస్తున్న జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు, మండల, గ్రామ స్థాయి సిబ్బందికి అభినందనలు తెలియచేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఉపాధిహామీ పథకం లో జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో ఉంచేందుకు కృషి చేయాలన్నారు.

## ఖమ్మం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయాధికారిగా చంద్రశేఖర్‌రావు

- అడిషనల్ సీనియర్ సివిల్ న్యాయాధికారిగా ఎం.కల్పన

ఖమ్మం లీగల్, ఏప్రిల్ 23: ఖమ్మం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయాధికారిగా కె.వి.చంద్రశేఖర్‌రావు, అడిషనల్ సీనియర్ న్యాయాధికారిగా ఎం.కల్పనలను నియమిస్తూ తెలంగాణ హైకోర్టు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఖమ్మం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయాధికారిగా ఉన్న మహమ్మద్ అబ్దుల్ జావీద్‌పాషాను 7వ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ క్రిమినల్ కోర్టు నాంపల్లి హైదరాబాద్, ఖమ్మం అడిషనల్ సీనియర్ సివిల్ న్యాయాధికారిగా ఉన్న కె.ఆశారాణిని 22వ అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ సికింద్రాబాద్‌కు బదిలీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

- జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్థ విక్రమ్‌సింగ్

ముదిగొండ, ఏప్రిల్ 23: ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తేనే మానవాళికి మనుగడ సాధ్యమవుతుందని జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్థ విక్రమ్‌సింగ్ అన్నారు. మంగళవారం ముదిగొండ మండలం బాణాపురం జడ్పీఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎర్త్‌డే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి, పర్యావరణం పట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు. గ్రహాలన్నింటిలో ఒక్క భూగ్రహం మీద మాత్రమే మానవ మనుగడకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి లేదంటే నిర్మూలించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఎర్త్‌డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు మెమోంటో, ప్రశంసాపత్రం అందించి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఏఐడీ సంస్థ డైరెక్టర్ హరిప్రసాద్, తహసీల్దార్ రామారావు, ఎఫ్ఆర్వో శ్రీనివాసరావు, ఎంఈవో రామాచారి, నాగమణి, పాపయ్య, శ్రీనివాస్, రాజేష్ పాల్గొన్నారు.



విద్యార్థినికి ప్రశంసాపత్రాలను అందజేస్తున్న జిల్లా అటవీశాఖ అధికారి విక్రమ్‌సింగ్

## గుర్తు తెలియని వాహనం ఢీకొని పంచాయతీ కార్మికుడు మృతి


ప్రసాద్

కొణిజర్ల, ఏప్రిల్23: గుర్తు తెలియని వాహనం ఢీకొని గ్రామ పంచాయతీ కార్మికుడు మృతి చెందిన సంఘటన పల్లిపాడు-శాంతినగర్ గ్రామాల మధ్య చోటు చేసుకుంది. ఎస్ఐ శంకర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. తల్లాడ మండలం వెంగన్నపేట(గూడూరు) గ్రామానికి చెందిన పాలకుర్తి ప్రసాద్(24) పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్‌గా పని చేస్తున్నాడు. సోమవారం కొణిజర్ల మండలం లాలాపురం గ్రామంలో ద్విచక్ర వాహనంపై ఓ శుభకార్యానికి వెళ్లి వస్తుండగా, పల్లిపాడు వద్ద ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

### గుండెపోటుతో న్యాయవాది..


భాస్కర్‌రావు మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

పెనుబల్లి, ఏప్రిల్ 23: వీఎంబంజర్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది పీవీజీ.భాస్కర్‌రావు(42)మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. భాస్కర్‌రావు మృతదేహానికి ఎమ్మెల్యే మట్టా రాగమయి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ సప్తపది నేత్రదానంపై కుటుంబసభ్యులకు అవగాహన కల్పించి భాస్కర్‌రావు నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి తరలించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ షేక్.అబ్దుల్‌కలాం, అధ్యక్షుడు పోట్రు వెంకటేశ్వరరావు, కార్యదర్శి సుంకర సత్యనారాయణ, కోశాధికారి వినయ్‌ప్రతాప్, నాళ్ల జయరామ్, మంగపతిరావు, వెలువాల మోహన్‌రావు, కారుమంచి ఆనంద్, నాగేశ్వరరావు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

### సీతారాంపురం చర్చి ఫాస్టర్..

ఖమ్మం రూరల్, ఏప్రిల్ 23: మండల పరిధిలోని సీతారాంపురం గ్రామంలో చర్చి ఫాస్టర్ ప్రేమ్‌కుమార్ (46) గుండెపోటుతో మంగళవారం మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. నివాళులర్పించిన వారిలో దండ్యాల వెంకటేశ్వరరావు, బొడ్డు ఉపేందర్, భార్గవ్, ఉప్పలయ్య వీరబాబు మహేష్, ధర్మరాజు తదితరులు ఉన్నారు.

### చికిత్స పొందుతూ వ్యక్తి ...

తిరుమలాయపాలెం, ఏప్రిల్ 23: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన వెదుళ్లచెర్వులో జరిగింది. మండలంలోని వెదుళ్లచెరువుకు చెందిన అజ్మీర రమేష్ (37) వ్యవసాయ కూలీగా జీవిస్తున్నాడు. సోమవారం ద్విచక్రవాహనంపై ఖమ్మం వెళ్లి ఇంటికి వస్తుండగా తిరుమలాయపాలెం గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న వాహనం తప్పించబోయి కింద పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతడిని 108 సహాయంతో స్థానికులు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుడికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు.

# మా మొర ఆలకించండి!

- 20 నెలలుగా అందని జీతాలు
- జీసీసీలో విధులు నిర్వహిస్తున్న నాటి వీఆర్వోల దుస్థితి
- వేతనాలు అందించి ఆదుకోవాలని వేడుకోలు


ఎమ్మెల్యే కూనంనేనికి వినతి పత్రం అందిస్తున్న వీఆర్వోలు(ఫైల్)

భద్రాచలం, ఏప్రిల్ 23: గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వీఆర్వోలు 20 నెలలుగా జీతాలు అందుకోలేని దుస్థితిలో ఉన్నారు. 2020లో గత ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దు చేసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో లాటరీ విధానం ద్వారా ప్రభుత్వం వెలుపల ఉన్న తెలంగాణ గిరిజన కోఆపరేటివ్ కార్పోరేషన్(జీసీసీ) భద్రాచలం డివిజన్‌లో జూనియర్ అసిస్టెంట్లుగా 16 మందిని నియమిస్తూ అప్పటి కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో భద్రాచలం జీసీసీ డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్లు(నాటి వీఆర్వోలు)లకు జీతాల చెల్లింపులో సాంకేతికపరమైన అవరోధం కారణంగా జీతాల చెల్లింపు సాధ్యం కావడం లేదని తెలుస్తోంది. ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్న వారికి 010 పద్దు కింద ట్రెజరీ ద్వారా జీతాల చెల్లింపులు చేయాల్సి ఉండగా, ఆ విధానం అమలు చేసేందుకు అవకాశం లేకపోవడంతో జీతాల చెల్లింపు సాధ్యం కావడం లేదని ఉద్యోగులు వాపోతున్నారు. రెవెన్యూ శాఖలో పదోన్నతులు, సీనియార్టీని జీసీసీలో కోల్పోయి రెండు విధాల తాము నష్టపోయామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు. జీతాల చెల్లింపునకు, మార్గం సుగమం చేస్తామని మంత్రి పేర్కొన్నారని, అయితే ఇంత వరకు తమకు జీతాలు చెల్లింపులు లేకపోవడంతో ఆర్థికపరంగా తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు జూనియర్ అసిస్టెంట్లుగా బాధ్యతలు నిర్వహిస్తున్న నాటి వీఆర్వోలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు 010 విధానం ద్వారా జీతాలను చెల్లించేలా చూడాలని వారు అభ్యర్థించారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వీఆర్వోలు కోరుతున్నారు.

## ప్రమాదవశాత్తూ నిప్పంటుకొని మొక్కజొన్న పంట దగ్ధం

- 4 ఎకరాల్లో పంట నష్టం


మంటలను ఆర్పుతున్న రైతులు

చింతకాని, ఏప్రిల్ 23: మండల పరిధిలోని నేరడ, లచ్చగూడెం గ్రామాల్లో మొక్కజొన్న పొలాలకు నిప్పు అంటుకుని సుమారు 4ఎకరాల్లో మొక్కజొన్న పంట దగ్ధమైంది. ప్రమాదవశాత్తూ మేకపోతుల శివ అనే రైతుకు చెందిన మొక్కజొన్న పంటకు నిప్పు అంటుకోవడంతో భారీగా మంటలు ఎగిసి పడ్డాయి. ఎండ వేడిమికి తోడు ఈదురు గాలులు తోడవడంతో మంటలు పక్క పొలాలకు వ్యాపించింది. సమీపంలో ఉన్న రైతులు బాధిత రైతులను అప్రమత్తం చేయడంతో పాటు గ్రామం నుంచి సుమారు 30 మంది రైతులు అక్కడ చేరుకుని వ్యవసాయ విద్యుత్ మోటార్ల నీటితో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. శ్రీరాముల జమలయ్య, మునగంటి పుల్లయ్య కౌలు రైతులకు చెందిన రెండు ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా దగ్ధమైంది. నేరడ గ్రామంలో రైతులు పంట వ్యర్థాలకు నిప్పు పెట్టడంతో క్షణాల్లో భారీగా మంటలు ఎగిసిపడి గ్రామ సమీపంలోకి వ్యాపించడంతో గ్రామస్థులు ఫైరింజన్‌కు సమాచారం ఇవ్వడంతో ఘటన ప్రాంతానికి చేరుకుని సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. నేరడ గ్రామ సమీపంలోని ఓ ప్రైవేటు సెల్ ఫోన్ కంపెనీకి చెందిన టవర్ వద్ద భారీగా మంటలు వ్యాపించడంతో గ్రామస్థులు అప్రమత్తమై మంటలను ఆర్పివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని మండల వ్యవసాయ అధికారి పల్లెల నాగయ్య తెలిపారు. రైతులు పంట వ్యర్థాలను కాల్చొద్దని సూచించారు.

## చెల్లని చెక్కు కేసులో వ్యక్తికి 3 నెలల జైలు

ఖమ్మం లీగల్, ఏప్రిల్ 23: చెల్లని చెక్కు కేసులో నిందితుడైన ఖమ్మం పట్టణం యుపీహెచ్ కాలనీకి చెందిన దొడ్డ లింగయ్యకు ఖమ్మం మొదటి అదనపు ప్రథమశ్రేణి కోర్టు న్యాయాధికారి కాసరగడ్డ దీప 3నెలల జైలు శిక్షతో పాటు ఫిర్యాదికి నిందితుడు 2లక్షల రూపాయలు చెల్లించాలని మంగళవారం తీర్పు చెప్పారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం నగరం పాండురంగాపురానికి చెందిన ఫిర్యాది విన్నకోట సంతోష్‌కుమార్ వద్ద నిందితుడు వ్యాపార నిమిత్తం 2019 నవంబరు 19న రూ. లక్ష యాభై వేలు తీసుకొని అదే రోజు నిందితుడు ఫిర్యాదికి ప్రాంసరీ నోటు వ్రాయించి ఇచ్చాడు. తరువాత ఫిర్యాది తన రుణం తిరిగి చెల్లించమని ఒత్తిడి చేయగా నిందితుడు నగదుకు సంబంధించిన చెక్కు ఇచ్చాడు. ఫిర్యాది తన ఖాతాలో జమ చేయగా బ్యాంకు వారు పేమెంట్ స్టాపుడుబై డ్రాయర్ గా మెమో ఇచ్చినారు. ఫిర్యాది తన న్యాయవాది ద్వారా లీగల్ నోటీసు జారీచేసి కోర్టులో ప్రైవేటు కేసు దాఖలు చేయగా, కేసును విచారించిన న్యాయాధికారి నేరం రుజువు కావడంతో పైవిధంగా శిక్ష విధిస్తూ తీర్పుచెప్పారు.

## ఇసుక డంప్ సీజ్

ముదిగొండ, ఏప్రిల్ 23: మండలంలోని పెద్దమండవ గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 50 ట్రాక్టర్ల ఇసుక డంప్‌ను సోమవారం అధికారులు సీజ్ చేశారు. అభివృద్ధి పేరుతో అక్రమంగా ఇసుకను డంప్ చేశారన్న సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు.

## మృతురాలి అచూకీ లభ్యం

చింతకాని, ఏప్రిల్ 23: చింతకాని మండలం వందనం సమీపంలోని పొలాల్లో సోమవారం మృతి చెందిన గుర్తు తెలియని మహిళ ఆచూకీ లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సదరు మృతురాలు ఉపతల పోచమ్మ (56) నిజామాబాద్ జిల్లా మల్కాపూర్‌కు చెందినదిగా గుర్తించారు. కాగా ఆమె కుమారుడు రాజు ఖమ్మం సమీపంలోని వైఎస్ఆర్ కాలనీలో కొన్నేళ్లుగా నివాసముంటున్నాడు. వారం క్రితం ఆమె మల్కాపూర్ నుంచి కుమారుడి ఇంటికి వచ్చింది. ఆమెకు నిత్యం నాటు కల్లు సేవించే అలవాటు ఉన్నట్లు కుమారుడు తెలిపాడు. అదే విధంగా కొంతకాలంగా మతిస్థిమితం కూడా లేనట్లు ఆయన పేర్కొన్నాడు. ఆదివారం ఉదయం ఆమె కల్లు కోసం వందనం సమీపంలోని పొలాల్లో వెతుకుతూ ఎండ తీవ్రతకు తట్టుకోలేక మృతి చెందినట్లు భావిస్తున్నారు. మృతిరాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## పింఛన్లు నిలిపివేశారని రైతుల ఆందోళన

- సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కనకయ్యకు వినతి


రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

ఇల్లెందుటౌన్, ఏప్రిల్ 23: రైతులకు రుణాలు ఉన్న బ్యాంకుల్లో పింఛన్లు, ఇతర లావాదేవీలను బ్యాంక్ అధికారులు నిలిపివేయడంతో రైతులు లబోదిబోమంటున్నారు. తమకు కనీసం ఉపాధి కూలీ డబ్బులు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇల్లెందు నియోజకవర్గం పరిధిలోని కామేపల్లి మండలం, బర్లగూడెం గ్రామానికి చెందిన సుమారు 20 మంది గిరిజన రైతులు మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి పత్రం అందించారు. రుణాలు ఉన్న తమకు కామేపల్లిలో ఉన్న బ్యాంక్ అధికారులు లావాదేవీలు నిలిపివేశారని ఎమ్మెల్యేకు తెలిపారు. దాంతో స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత బ్యాంక్ అధికారులతో మాట్లాడి రైతుల సమస్య వివరించారు. అయితే ఈ సమస్యను ఖమ్మం జిల్లా కలెక్టర్ దృష్టి తీసుకెళ్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు.

## రోడ్డు ప్రమాదంలో భార్య మృతి: భర్తకు గాయాలు


సత్యవతి

వెంకటాపురం(నూగూరు), ఏప్రిల్ 23: మండలంలోని యోగితానగర్ గ్రామ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్య మృతిచెందగా భర్తకు గాయాలయ్యాయి. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గొంపెల్లి గ్రామానికి చెందిన లక్ష్మణరావు, ఆయన భార్య సత్యవతి(55) ద్విచక్రవాహనంపై వాజేడు మండలం కొప్పుసూరు గ్రామంలోని బంధువుల ఇంటికి వెళ్తుండగా, మండలంలోని యోగితానగర్ శివారు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పిం చే యత్నంలో ద్విచక్రవాహనం అ దుపుతప్పి కిందపడ్డారు. దీంతో సత్యవతి అక్కడికక్కడే మృతిచెందగా, లక్ష్మణరావుకు గాయాలయ్యాయి. స్థానికులు లక్ష్మణరావును వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో చక్రస్నానం

- పంచామృతాలతో ఉత్సవమూర్తులకు ప్రత్యేక స్నపనం
- నేడు నిత్య కల్యాణాల పునరుద్ధరణ



చక్రతీర్థం నిర్వహిస్తున్న దృశ్యం

భద్రాచలం, ఏప్రిల్ 23: భద్రాచలంలో వసంతపక్ష ప్రయుక్త నవాహ్నిక బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మహోత్సవాల్లో భాగంగా చివరిరోజైన మంగళవారం ఉద యం గోదావరిలో స్వామివారి సుదర్శన చక్రానికి భక్తిప్రపత్తులతో చక్రస్నానం నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా సీతారామచంద్రస్వామిని, సుదర్శనచక్రాన్ని ఆలయం నుంచి పల్లకిలో ఊరేగింపుగా తీసుకొచి గోదావరి తీరంలోని పునర్వసు మం డపంలో పంచామృతాలతో స్నపనం నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో ధ్వజఅవరోహణం చేసి ద్వాదశ ప్రదిక్షణలు నిర్వహించారు. రాత్రి శేష వాహనంపై స్వామివారికి తిరువీధిసేవ నిర్వహించారు.

### ముగిసిన బ్రహ్మోత్సవాలు


రామాలయంలో ఎంపీ నామా

శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఏప్రిల్ 9న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు మంగళవారం జరిగిన చక్రతీర్థం ధ్వజావరోహణం, ద్వాదశ ప్రదక్షిణములు, ద్వాదశారధనలు, శ్రీ పుష్పయాగంతో పరిసమాప్తమయ్యాయి. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయంలో నిలిపివేసిన నిత్యకల్యాణాలను బుధవారం పునఃప్రారంభిస్తా రు. ఇదిలా ఉండగా భద్రాద్రి రామయ్యను మంగళవారం ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు దర్శించుకున్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఉన్నారు. ఇదిలా ఉండగా ఏపీలోని కడప జిల్లా మైదుకూరుకు చెందిన ఎం.జయరాముడు, లక్ష్మీదేవి దంపతులు స్వామివారి అన్నదాన పథకానికి రూ.50 వేలు విరాళంగా ఇచ్చారు.



## మంత్రి తుమ్మలకు ఘన సన్మానం



మణుగూరుటౌన్, ఏప్రిల్ 23: మణుగూరు పట్టణంలోని కిన్నెర కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ జనరల్ బాడీ సమావేశ అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, టీడీపీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. పూల మాలలు వేసి శాలువాలతో సత్కరించారు. సన్మానించిన వారిలో టీడీపీ శ్రేణులు వి.చలపతిరావు, తాళ్లూరి జగదీశ్వర రావు, మహిళ నాయకులు బచ్చల భారతి, కమరున్నీసా బేగం తదితరులు ఉన్నారు.

# కరువైన నీడ.. బరువైన 'ఉపాధి'

**మండుటెండలో మగ్గుతున్న కూలీలు**

**పని ప్రదేశాలలో కానరాని సౌకర్యాలు... తప్పని వెతలు**

**రెండునెలలుగా అందని వేతనాలు**

జూలూరుపాడు, ఏప్రిల్ 23: గ్రామాల్లోని నిరుపేద కూలీలకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. దీని ద్వారా ఏడాదిలో వంద రోజులు పని కల్పించాలనేది ఉద్దేశం. ఏళ్ల తరబడి ఈ పథకం అమలు జరుగుతున్నా ప్రతి ఏటా ఎదుర్కొనే సమస్యలను కూలీలు నేటికి ఎదుర్కొవల్సి వస్తోంది. పరిస్థితిలో ఎటువంటి మార్పు లేదు. కూలీల వెతలు తీరడం లేదు. అసౌకర్యాల నడుమ కూలీలు నానా అవస్థలు పడాల్సి వస్తోంది. కనీస సౌకర్యాల కల్పనలో ప్రభుత్వ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. కూలీలకు ఎటువంటి అసౌకర్యమూ కలగకుండా పని ప్రదేశాల్లో సకల సౌకర్యాలు కల్పిస్తామని ప్రభుత్వం ఊదరగొడుతున్నా క్షేత్రస్థాయిలో మాత్రం వాటి జాడే లేదు. మండుటెండలోనే పనులు చేస్తు కూలీలు అల్లాడిపోతున్నారు. పనులు జరిగేచోట నిలువ నీడ లేకపోవటంతో కూలీలు ఎండ తీవ్రతకు నీరసించిపోయి వడదెబ్బ బారిన పడుతున్నారు. జూలూరుపాడు మండలంలోని 24 పంచాయతీల పరిధిలో 6067 మందికి జాబ్‌కార్డులు ఉండగా, 10984 మంది ఉపాధి కూలీలు ఉన్నారు. కాగా ప్రస్తుతం పనులకు 2400 మంది కూలీలు హాజరవుతున్నారు. చెక్‌డ్యాం, నీటి కాల్వలు, చెరువుల్లో పూడికతీత, మట్టి రహదారుల పనులను చేపడుతున్నారు.

**పని ప్రదేశాల్లో కానరాని సౌకర్యాలు**

పని ప్రదేశాల్లో నీడ కోసం కూలీలు వెంపర్లాడాల్సిన పరిస్థితి దాపురించింది. ఎండలో కూలీలు మలమల్లాడిపోతున్నారు. కూలీలు ఎండ నుంచి ఉపశమనం పొందడానికి టెంట్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా అలాంటివి ఏమి లేకపోవడంతో కూలీలు ఎండ తీవ్రతకు విలవిల్లాడుతున్నారు. దీంతో ఎండనుంచి సేదతీరడానికి వీలు లేక ఎండలోనే మగ్గిపోతున్నారు. కూలీలు వడదెబ్బకు గురవుతున్నారు. ప్రతి ఏటా ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నప్పటికి ఫలితం కనిపించడం లేదని కూలీల పట్ల చిన్న చూపు ప్రదర్శించడం సరికాదని కూలీలు వాపోతున్నారు. కూలీలు పని చేస్తున్న ప్రదేశాల్లో గొంతెండితే తడిపే దిక్కే లేదు. తాగునీటి వసతిని కల్పించకపోవడంతో దాహార్తిని తీర్చుకోలేక కూలీలు అల్లాడుతున్నారు. కూలీలకు నీరందించేందుకు ఏర్పాట్లు చేయకపోవడంతో కూలీలు బాటిళ్లలో నీరు ఇంటి వద్ద నుంచే తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. బాటిళ్లలో నీరు కొద్దిసేపటికే వేడెక్కిపోవడంతో అవి దాహార్తి తీరడం లేదని కూలీలు ఆవేదన చెందుతున్నారు. కూలీలు ఎండలో పని చేసే క్రమంలో వడదెబ్బకు గురికాకుండా వారికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరఫరా చేయాలి. కాగా వాటిని ఎక్కడ కూలీలకు పంపిణీ చేసిన దాఖలాలు లేవు. ఇదిలా ఉండగా కూలీలు పని చేసే సమయంలో గాయపడిన, ప్రమాదాలు జరిగితే తక్షణమే ప్రథమ చికిత్స అందించడానికి మెడికల్ కిట్లను పని ప్రదేశాల్లో అందుబాటులో ఉంచాలి. కాగా మెడికల్ కిట్‌లు ఎక్కడ కనిపంచవు. ఎటువంటి వైద్య సౌకర్యాలు కల్పించకపోవడంతో కూలీలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది.



కప్పలకుంట చెరువులో పూడికతీత పనులను చేపడుతున్న కూలీలు

**రెండు నెలలుగా అందని వేతనాలు...**

ఉపాధి కూలీలకు వారానికోసారి వేతనం చెల్లించాల్సి ఉంది. కాగా అధికారుల నిర్లక్ష్యమో, ప్రభుత్వ అలక్ష్యమో తెలియదు కానీ ఎన్నడూ సకాలంలో వేతనాలు తాము పొందలేదని కూలీలు అంటున్నారు. రెండు నెలలు తరబడి వేతనాల కోసం ఎదురుచూడాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. తమ పట్ల నిర్లక్ష్యాన్ని వీడాలని కోరుతున్నారు.

## మణుగూరులో కలెక్టర్ పర్యటన



మణుగూరులో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

మణుగూరు, ఏప్రిల్ 23: కలెక్టర్ ప్రియాంక అలా మంగళవారం మణుగూరు డివిజన్‌లోని పినపాక, మణుగూరు మండలాల్లో ఆకస్మిక పర్యటన చేశారు. ఈ సందర్భంగా మణుగూరు జడ్పీ పాఠశాలలో స్ట్రాంగ్ రూంలను పరిశీలించి, భద్రత వివరాలను మణుగూరు డీఎస్పీ, సీఆర్‌పీఎఫ్ సిబ్బందిని అడిగారు. అంతేకాకుండా ఇదే పాఠశాలలో పోలింగ్ కేంద్రాలు కూడా ఉండటంతో వాటిని పరిశీలించారు. కలెక్టర్ వెంట డీఆర్‌డీవో పీడీ విద్యాచందన, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, ఇరిగేషన్ డీఈ రమేష్‌బాబు, ఏఈ సక్రు, మణుగూరు ఎంపీవో పల్నాటి వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అరుంధతీ పంచాయతీ సెక్రటరీ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

**అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు సత్వరమే పూర్తి చేయాలి**

పినపాక: పినపాక, మణుగూరు మండలాల్లోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతతో నిర్వహించాలని, వారం రోజుల్లో పనులు పూర్తి చేసి నివేదికలను పంపాలని కలెక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలో పర్యటించిన ఆమె పాండురంగాపురం ఎంపీయూపీఎస్ పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. అక్కడి మహిళలు తమ గ్రామంలో గత పదిరోజులుగా తాగు నీటికి పడుతున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో, తాగునీటి పైపు లైన్ వేసి సమస్యను పరిష్కరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విజయ్‌కృష్ణను, ఎంపీడీవోను ఆదేశించారు. అనంతరం జానంపేట జడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి, విద్యుత్, తాగునీరు, టాయిలెట్స్ తదితర ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. అనంతరం వలస ఆదివాసీ గ్రామమైన సుందరయ్య నగర్ గ్రామాన్ని సందర్శించారు. అక్కడి గిరిజనులతో మాట్లాడి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తమ గ్రామం నుంచి అశ్వినేపల్లి మల్లారం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఎన్నికల కోడ్ అమలులో ఉందని, కోడ్ ముగిసిన అనంతరం రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆర్అండ్‌బీ అధికారులకు సూచించారు. అంగన్వాడీ పాఠశాల టీచర్ పోస్టు ఖాళీగా ఉండడంతో పిల్లలకు పౌష్టికాహారం, చదువుకు ఇబ్బందవుతుందని మొర పెట్టుకున్నారు. రెండు రోజుల్లో డిప్యూటేషన్‌పై టీచర్‌ను గ్రామానికి పంపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గాలివానకు దెబ్బతిన్న ఇండ్ల వివరాలను, పంటల నష్టం, ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిస్థితిపై తహశీల్దార్ సూర్యనారాయణను వివరాలడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విద్యా చందన, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, డీఈ నళిని, పీఆర్ డీఈ సైదులురెడ్డి, పినపాక మండల ప్రత్యేకాధికారి హెచ్‌వీ రాంప్రసాద్, తహశీల్దార్ తోట సూర్యనారాయణ, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యాల్లో పాల్గొన్న కూనంనేని



వధూవరులను ఆశీర్వదిస్తున్న కూనంనేని

సుజాతనగర్, ఏప్రిల్ 23: సుజాతనగర్ మండలంలోని పలు శుభకార్యాలకు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మంగళవారం హాజరయ్యారు. మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెంది మూడు ధంజ్యా-లక్ష్మీ దంపతుల కుమారుడు శరత్ కుమార్-రేణుకల వివాహ రిసెప్షన్‌కి హాజరయ్యారు. అదే విధంగా భూక్యా బాలు కుమారుల వివాహానికి హాజరై వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి భూక్యా దస్రు, జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల రాములు పాల్గొన్నారు.

# పేదలకు పక్కా గృహాలు మంజూరు చేయాలి: కూనంనేని

కొత్తగూడెంటౌన్, ఏప్రిల్ 23: వడగండ్ల వాన, ఈదురు గాలులతో కొత్తగూడెం నియోజక వర్గంలో తీవ్ర నష్టం వాటిల్లిందని, పేదల ఇళ్లు, గుడిసెలు నేల మట్టంకావటంతో వారు నిరాశ్రయులుగా మారారని, వారందరికి పునరావాసం కల్పించటంతో పాటు పరిహారం చెల్లించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని కూలీ లైన్, గాజులరాజం బస్తీ, హనుమాన్ బస్తీ, బూడిదగడ్డ ఏరియాల్లోని ప్రభావిత ప్రాంతాలలో ఆయన పర్యటించారు. ఇటీవల కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి నష్టాన్ని బాధితులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న విద్యుత్ స్తంబాల, లైన్‌ల ఏర్పాటు పనులను పరిశీలించారు. పునరుద్ధరణ పనులను సత్వరమే చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని విద్యుత్‌శాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ళు కోల్పోయిన పేదలకు ప్రభుత్వం తొలి విడత ఇందిరమ్మ గృహల మంజూరిలో ప్రాధాన్యతను కల్పించాలని కోరారు. ఈదురు గాలులతో మామిడి రైతులు, వరి సాగు చేపట్టిన రైతులు తీవ్రంగా నష్టపోయారని, వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేపట్టి ప్రభుత్వానికి నివేదికను అందించాలని కోరారు. నష్టపోయిన రైతులకు పరిహారాన్ని చెల్లించాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే కూనంనేని డిమాండ్ చేశారు.



అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతున్న కూనంనేని

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న నామా



పూజల్లో పాల్గొన్న నామ

పాల్వంచ, ఏప్రిల్ 23 : భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ మండలం జగన్నాధపురం గ్రామంలోని శ్రీకనకదుర్గ దేవస్థానం(పెద్దమ్మగుడి)ని బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామానాగేశ్వరరావు మంగళవారం సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మార్గమధ్యంలో పాల్వంచ సీ-కాలనీ సెంటర్‌లో ఆగి కొద్దిసేపు మునిసిపల్ వర్కర్లు, పాదచారులు, వ్యాపారస్తులతో ముచ్చటించి అందరితో కలిసి అల్పాహారం స్వీకరించారు. అనంతరం ఖమ్మం పార్లమెంటరీ ఎన్నికల్లో తనకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, మండల అధ్యక్షుడు మల్లెల శ్రీరామ్మూర్తి, నాయుడు, సింధు తపస్వి తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా చక్రస్నానం



చక్రస్నానం నిర్వహిస్తున్న అర్చకులు

దుమ్ముగూడెం, ఏప్రిల్ 23: శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో చివరి అంకమైన చక్రస్నానం కార్యక్రమాన్ని పర్ణశాల రామయ్యకు మంగళవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులకు తిరుమంజనం అనంతరం గోదావరి నదిలో వేడుకను జరిపించారు. అనంతరం సుదర్శన హోమాన్ని నిర్వహించారు. ఉత్సవ అధికారి అనీల్‌కుమార్, ఆలయ ముఖ్య అర్చకులు శేషం కిరణ్‌కుమారాచార్యులు, రామభద్రాచార్యులు, సీతారామానుజాచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతీ ప్రాణికి తాగునీరు తప్పనిసరి

**ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**

బూర్గంపాడు, ఏప్రిల్ 23: ప్రతి ప్రాణకోటికి ఆహారంతో పాటు తాగునీరు అనేది తప్పనిసరి అని ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ అన్నారు. బూర్గంపాడు మండల పరిధిలోని సారపాకలో ఐటీసీ, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం పీవో ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఎండలు ముదురుతున్నందున ప్రజలు వారి అవసరాల నిమిత్తం ఇంటి నుంచి బయటకు వచ్చినప్పుడు దాహార్తిని తీర్చడానికి ఇటువంటి చలివేంద్రాలు ఎంతో ఉపకరిస్తాయని అన్నారు. సారపాక పారిశ్రామిక ప్రాంతమని ఎక్కువ శాతం ప్రజలు తప్పనిసరిగా ఇతర పనుల నిమిత్తం వస్తుంటారని, ప్రజలను దృష్టిలో పెట్టుకుని ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు చలివేంద్రంలో మంచినీరు అందుబాటులో ఉండేలా గ్రామపంచాయతీ ఈవో ప్రత్యేక బాధ్యత తీసుకుని వారి యొక్క సిబ్బందిని చలివేంద్రాన్ని సక్రమంగా నిర్వహించే విధంగా చూడాలన్నారు. ఎండాకాలంలో చలివేంద్రాల ఆవశ్యకత ఎంతో ఉంటుదని, దానిని గుర్తించి, ఇక్కడ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని పీవో అన్నారు. కేంద్రాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, ఐటీసీ ఉన్నతాధికారి చెంగళరావు, ఈవో మహేష్ తదితరులు పాల్గొన్నారు.




చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీవో ప్రతీక్ జైన్

## పోలింగ్ స్టేషన్లను సందర్శించిన ఆర్డీవో

పాల్వంచ, ఏప్రిల్ 23: కొత్తగూడెం ఆర్డీవో మధు మంగళవారం పాల్వంచ పట్టణ పరిధిలోని పలు పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. ప్రియదర్శిని కాలనీ, పాత పాల్వంచ ఉన్నత పాఠశాల, ఆశ్రమ ఉన్నత పాఠశాల, బొల్లోరిగూడెం ఉన్నత పాఠశాల, కరకవాగు ఉన్నత పాఠశాలల్లోని పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. ఆయా పోలింగ్ స్టేషన్లలోని సదుపాయాలను పరిశీలించారు. అధికారులకు తగూ సూచనలందించారు. ఆయన వెంట పాల్వంచ తహశీల్దార్ వివేక్, ఆర్ఐలు రవికుమార్‌రెడ్డి, హచ్చ పాల్గొన్నారు.

## సెలవుల్లో విద్యార్థులను పర్యవేక్షించాలి

దుమ్ముగూడెం, ఏప్రిల్ 23: వేసవి సెలవుల్లో విద్యార్థుల జీవన విధానాన్ని వారి తల్లిదండ్రులు నిరంతరం పర్యవేక్షించాలని హెచ్‌ఎం బోళ్ల వెంకటేశ్వర్లు కోరారు. నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రగతి పత్రాలను అందజేసిన అనంతరం తల్లిదండ్రులతో సమావేశమై మాట్లాడారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లకు ఎక్కువగా అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోకుండా చూడాలని, ఎండలో తిరగకుండా, వాగుల్లో స్నానాలు చేయకుండా కాపాడాలని సూచించారు.

## ఉపాధి పనులను పరిశీలించిన డీఆర్‌డీవో పీడీ

అశ్వాపురం, ఏప్రిల్ 23: మండల పరిధిలోని తుమ్మలచెరువు ఫారెస్ట్ బీట్‌లో జరుగుతున్న జాతీయ ఉపాధిహామీ పథకం పనులను మంగళవారం డీఆర్‌డీవో పీడీ విద్యాచందన పరిశీలించారు. ఉపాధిహామీ పనుల్లో మండలంలో కూలీలు అత్యధిక వేతనం పొందుతున్న నేపథ్యంలో ఆమె పనులను పరిశీలించి కూలీలలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఫారెస్ట్‌లో జరుగుతున్న కాంటూరు కందకాలను పరిశీలించారు. పెరిగిన వేతనాల ప్రకారం ప్రతీ కూలీ రోజుకు రూ.300పొందే అవకాశం ఉందని, దానికనుగుణంగా కూలీలు పనివేళలు పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్, ఎంపీఈవో శ్రీనివాస్, ఈజీఎస్ ఏపీవో సీతారాములు, ఐకెపి ఏపీఎం సత్యనారాయణ, ఫారెస్ట్ బీట్ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని పరిశీలించిన ఎఫ్‌డీవో

జూలూరుపాడు, ఏప్రిల్ 23: ప్రభుత్వం అటవీశాఖకు అప్పగించనున్న భూమిని మంగళవారం కొత్తగూడెం ఎఫ్‌డిఓ యు.కోటేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డును పరిశీలించి ఆర్ఐ తిరపతిరావు నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలో పులుసుబొంత ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ప్రభుత్వ అటవీ భూమిలో చేపడుతుందన్నారు. ఆ భూమికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూమిని అటవీ శాఖకు అప్పగిస్తుందన్నారు. జూలూరుపాడు రెవెన్యూ పరిధిలోని 250 సర్వే నెంబర్‌లో 106 ఎకరాల ప్రభుత్వ భూమిని రెండేళ్ల క్రితం అటవీ శాఖకు కేటాయించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. గతంలోనే అటవీ శాఖ, రెవెన్యూ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సర్వే కూడా పూర్తిచేయటం జరిగిందన్నారు. మొక్కల పెంపకానికి భూమి అనువుగా ఉంటుందో లేదో పరిశీలించినట్లు తెలిపారు. నివేదికను డీఎఫ్‌వోకు అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో ప్రసాద్‌రావు, ఆర్ఐ తిరుపతిరావు, సిబ్బంది హనుమంతరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్న ఎఫ్‌డీవో

## రైతులకు అసౌకర్యం కల్పించొద్దు



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

అశ్వారావుపేట, ఏప్రిల్ 23: ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారి బాబూరావు సొసైటీ సీఈవోను ఆదేశించారు. మంగళవారం ఆయన మండలంలోని అశ్వారావుపేట, నారాయణపురం సొసైటీల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

## 'కుంటుపడిన అభివృద్ధి'

జూలూరుపాడు, ఏప్రిల్ 23: ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలలో సమస్యలకు పరిష్కారం లభించకపోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఎం మండల కార్యదర్శి యాసా నరేష్ ఆరోపించారు. మంగళవారం జూలూరుపాడులో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటి ఎద్దడి నెలకొనడంతో ప్రజలు వేసవిలో తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నప్పటికి పట్టించుకోపోవటం తగదన్నారు. గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టకపోవటంతో మురికి కూపాలుగా మారటంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలలో అభివృద్ధి కుంటుపడిందన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

పాల్వంచ, ఏప్రిల్ 23: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతు సంఘం (ఏఐకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ కోరారు. మంగళవారం పాల్వంచ చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో నాయకులు ముత్యాల విశ్వనాథం అధ్యక్షతన రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని భ్రష్టు పట్టించిన బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రైతు పండించిన పంటలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస మద్దతు ధర కల్పించాలని, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలకులపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏపూరి బ్రహ్మం, చంద్ర నరేంద్ర, కల్లూరి వెంకటేశ్వరరావు, సలిగంటి శ్రీనివాస్, చిరుమామిడి వెంకటేశ్వరరావు, రాంచందర్, సీతారాంరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జేకే 5ని సందర్శించిన డైరెక్టర్

ఇల్లందుటౌన్, ఏప్రిల్ 23: సింగరేణి ఇల్లందు ఏరియా జేకే5 ఓసీలో మంగళవారం సింగరేణి ప్రాజెక్ట్, ప్లానింగ్ డైరెక్టర్ జి.వెంకటేశ్వరరెడ్డి పర్యటించారు. అధికారులతో సమిక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఓసీలో పని స్థలాలను పరిశీలించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణ రోజువారి లక్ష్యాలను అధిగమించాలని తెలిపారు. వర్షకాలంలో బొగ్గు ఉత్పత్తికి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేయనున్న పంపుడు స్టోరేజీ పవర్ ప్లాంట్ ఇల్లందు ఏర్పాటు చేయనున్నట్టు ప్రకటించారు. దీనితో సహజ వనరులను వినియోగించి విద్యుత్ ఉత్పత్తి ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం జాన్ ఆనంద్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిగా అనుభవం ఉంది: బలరాం నాయక్

మణుగూరుటౌన్, ఏప్రిల్ 23: గత కాంగ్రెస్ ప్రభుత హయాంలో కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన అనుభవం ఉంది, నాడు పినపాక నియోజకవర్గ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించా పరిశ్రమలు, బ్రిడ్జిలు, రోడ్లు, సాగునీటి పథకాలు ఎన్నో ఏర్పాటు చేయించా అని కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్ అన్నారు. మంగళవారం మణుగూరులోని కిన్నెర కళ్యాణ మండపంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడారు. బీపీఎల్ విస్తరణకు భూమిని సేకరించారని తాను గెలిచాక బీపీఎల్ విస్తరణకు కృషి చేసి ఈ ప్రాంతంలోని 5 వేల మంది నిరుద్యోగులకు ఉపాధిని కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. డీసీసీ అధ్యక్షుడు పొదెం వీరయ్య మాట్లాడుతూ.. భారత దేశానికి స్వాతంత్ర్యానికి ముందు నుంచి నేటి వరకు దశ దిశను చూపింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టులు పులుసుబొంత, పట్టివాగు, సీతమ్మ సాగర్ ప్రాజెక్టులను తిరిగి కార్యచరణకు తీసుకువచ్చి ప్రారంభిచుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్‌ను గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య, టీడీపీ నాయకులు వాసిరెడ్డి చలపతిరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పోలెబోయిన శ్రీవాణి, బచ్చల భారతి, ముత్తినేని సుజాత, సరెడ్డి పుల్లారెడ్డి, తాళ్లూరి జగదీశ్వర రావు, చందా సంతోష్, పి.నవీన్, కాటిబోయిన నాగేశ్వరరావు, ఇక్బాల్ హుస్సేన్, త్యాగరాజన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బలరాం నాయక్